# పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి



## జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికా రులను ఆదేశించారు. మహబూ బాబాద్ 16వ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్‌రూంను, కౌంటింగ్ కేంద్రాలకొరకు

16లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 23, డిసెంబర్ 2023 — 16 పేజీలు




వివరాలు 2లో..

## దిగుబడి లేక..

# దిగులు

వివరాలు 2లో..

- భారీగా తగ్గిన పత్తి పంట
- వర్షాభావ పరిస్థితులతో నష్టపోయిన రైతులు
- పత్తితీతకు కూలీల కొరత
- పెట్టుబడి రాదని కర్షకుల ఆందోళన

**పరకాల-ప్రభాతవార్త:**

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ప్రధాన పంటగా రైతులు పత్తి పంటను సాగుచేశారు.గత ఏడాది పత్తి సాగు గణనీయంగా పెరిగిందని చెప్పొచ్చు. మండలంలో 19వేల ఎకరాల పత్తి పంట సాగుచేయగా 1.90 నుంచి 2.50 ఎకరాల వరకు దిగుబడి వస్తుందని వ్యవసాచ అధికారులు ప్రభుత్వానికి తెక్కలు పంపారు.కానీ ఈ ఏడాది పత్తి పంటను సాగు చేసిన రైతుల పరిస్థితి ఆందోళన కరంగా మారింది.విత్తన సమయంలో అనుకూలంగా వర్షాలు లేకపోవడంతో విత్తనాలు వేయడం ఆలస్యమైంది. తర్వాత మోస్తారు వర్షాలు కురిసిన మండలంలో కొన్ని గ్రామాల్లో పంట పొలాల్లో వర్షపు నీరు చేరి పంట పొలాలు దెబ్బతిన్నాయి.మరికొన్ని రోజులు భారీ వర్షాలు కురవడంతో పంట ఎదుగడం నిలిచిపోయింది. తర్వాల వర్షాభావం అనుకూ లించక పోవడంతో ఎదుగుదలకు

## ఘోర రోడ్డు....

# ప్రమాదం

2లో..







- రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం
- కారును ఢీ కొట్టిన లారీ
- దైవదర్శనానికి వెళ్తుండగా ఘటన
- చూపరులను కంటతడి పెట్టించిన హృదయ విధారక ఘటన

**ఏటూర్‌నాగారం, ఎల్కతుర్తి : ప్రభాతవార్త:**

ఘోర రోడ్డు ప్రమాద ఘటనలో చూపరులను కంట తడిపెట్టించిన హృదయ విధారక సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన మంతెన శంకర్, మంతెన కాంతయ్య కుటుంబ సభ్యులతో వేములవాడ దైవ దర్శనానికి గురువారం రాత్రి బయలుదేరి వెళ్తుండగా, హన్మకొండ జిల్లాలోని ఎలుకతుర్తి మండలం, పెంచికలపేట గ్రామశివారులో అర్ధరాత్రి కరీంనగర్ నుండి వస్తున్న లారీ కారును ఎదురుగా బలంగా ఢీ కొట్టడంతో కారు నుజ్జు నుజ్జై నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారిలో మంతెన శంకర్ (60), మంతెన భరత్ (26), మంతెన కాంతయ్య (68), మంతెన చందన (14)లు మృతి చెందారు. మిగత వారికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. వారిలో మంతెన రేణుక పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మృతదేహాలను ఏటూర్‌నాగారం చేరుకోవడంతో కుటుంభీకులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. ఈ సంఘటనతో గ్రామంలో విషాదాఛాయలు నెలకొన్నాయి.

**రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సీతక్క:**

రోడ్డు ప్రమాదంలో ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు నలుగురు దైవ దర్శనానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వీరి మృతి పట్ల పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎంజీఎంలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని వైద్యులను మంత్రి

## వినియోగదారులు చట్టాలపై...

# పెంచుకోవాలి

▸▸ ఆన్‌లైన్ కొనుగోళ్ల విషయంలో జాగ్రత్తలు వహించాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అదేవిధంగా ఆన్‌లైన్ కొనుగోళ్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహిం చాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం-2023 సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకు వివరాలు, ఓటీపీ వివరాలు ఎవరికి చెప్పవద్దని, ఆన్‌లైన్‌షాపింగ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు ప్రకటనలకు ఆకర్షితులై మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈ-కామర్స్, డిజిటల్ వర్తక శంఖంలో వినియోగదారుల రక్షణ(ఎలక్ట్రానిక్ కామర్స్) అనే

## ఐలోని మల్లన్న ఆలయ చైర్మన్

# మజ్జిగేనా..?

2లో..

- ఆలయ కమిటీపై ఎటు తేల్చని ఎండోమెంట్ ఉత్తర్వులు
- జాతర సమీపిస్తున్న, ముందుకు సాగని రినోవేషన్ కమిటీ
- ఆలయ కమిటీపై అధికార పార్టీ ఆలోచన ఏముందో..!

**ఐనవోలు ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రషంలో ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా ఐనవోలు శ్రీమల్లి కార్జున స్వామి ఆలయం విరా జిల్లుతుంది. ప్రతి ఏటా మకర సంక్రాంతి నుండి ఉగాది వరకు అత్యంత వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి.కాగా గత ప్రభుత్వం 2023 సంవత్సరం జనవరి 10వ తారీఖు ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మజ్జిగ జైపాల్‌తో పాటు మరో 14మందితో ఆలయ ట్రస్ట్


GOVERNMENT OF TELANGANA

# దిగుబడి దిగులు

**మొదటి పేజి తరువాయి :**

అవసరమైన తేమ శాతం భూమిలో లోపించడంతో పిందే కాయ రాలిపోయింది. దీంతో దిగుబడపై తీవ్ర ప్రభా వాన్ని చూపించింది. దీనికితోడు ఎర్ర తెగులు బెడద, ఆకు ముడత తెగులు పంటకు సోకి కొన్ని గ్రామాల్లో పత్తి పంటను నాశనం చేశాయి. వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించి మందులు పిచికారి చేసిన ఫలితం లేకుండా పోయిందని రైతులు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దిగుబడిపై అన్నదాత దిగులు...**

పత్తి ధర పెరుగుతుందన్న సంతోషంలో ఉన్న రైతులకు దిగుబడిపై దిగులు పట్టుకుంది. మొదట్లో ఎకరాకు 8-10 క్వింటాళ్ల వరకు పత్తి వస్తుందని రైతులు భావించారు. తీరా చూస్తే 5-6 వరకు దిగుబడి కూడా రాని పరిస్థితి. దీంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. 1,2 సార్లు పత్తిని ఏరేస్తే చాలు పంటలను వదిలివేయవచ్చు అనే పరిస్థితి దాపురించిందని రైతులు అంటు న్నారు.

**కూలీలు దొరకక ఇబ్బందులు...**

ప్రధాన పంట ఈ ఏడాది రైతులు పత్తిని సాగు చేసిన దిగుబడి లేక దిగులు చెందుతున్న తరుణంలో కూలీల కొరత పట్టి పీడిస్తోంది. ఒక్క కూలీకి రూ.300 నుండి 500 ఒక్క రోజుకు డిమాండ్ పెరిగింది. దీంతో సామాన్య రైతులపై కూలీల ప్రభావం ఎక్కువగా పడుతున్నది.

# ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటి పేజి తరువాయి :**

**రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సీతక్క :**

రోడ్డు ప్రమాదంలో ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు నలుగురు దైవ దర్శనానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వీరి మృతి పట్ల




పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎంజిఎంలో చికిత్స పొందు తున్న వారికి మెరుగైన వైద్య సదు పాయం అందించాలని వైద్యులనుమంత్రి సీతక్క ఆదేశించారు.



# ఐలోని మల్లన్న ఆలయ చైర్మన్ 'మజ్జిగెనా'..?

**మొదటి పేజి తరువాయి :**

బోర్డు కమిటీని నియమిస్తూ దేవాదాయశాఖ నుండి ఉత్వర్వులు వెలువడగా అట్టి కమిటీపై పైల శ్రీనివాస్ అనే వ్యక్తిహై కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ రద్దైన విషయం తెలిసిందే. అదే కమిటీని మజ్జిగతో పాటు 11మంది డైరెక్టర్లతో పునరుద్ధరణ కమిటీ సంవత్సర కాల పరిమితితో నియమిస్తూ అక్టోబర్ 6వ తేదీన దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున పునరుద్ధరణ కమిటీ పదవి బాధ్యతలు స్వీకరించడంలో అనివార్యమైంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో అనూహ్య రీతిలో ఫలితాలు తారుమారై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఎలక్షన్ కమిషన్‌కు ముందు ఎండోమెంట్ ఇచ్చిన ఉత్తర్వులు జారీ చేసిన పునరుద్ధరణ కమిటీ సభ్యులేఆలయ అభివృద్ధి కమిటీగా కొనసాగేనా ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మరో ఆలయ అభివృద్ధి కమిటీని ప్రతిపాదింస్తుందా అనే అంశం చర్చంశనీయంగా మారింది. గత పాలక ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదించిన ఆలయ కమిటీని ఎండోమెంట్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అదే కమిటీ కొనసా గుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఎండో మెంట్ అధికారులు సూచించిన ఆలయ కమిటీ సభ్యులు పదవి బాధ్యతలు చేపట్టకపోవడంతో స్వామి వారి బ్రహో త్సవాలు(జాతర) సమీపి స్తుండడంతో ఆలయ అభివృద్ధి ముందుకు సాగక పలు సమస్యలు పేరకుపోయి భక్తులు ఇబ్బందులు ఎదుర్కొ కునే ప్రమాదం ఉందని పలువురు భక్తులు ఆరోపి స్తున్నారు. ఇప్పటికైనా ఎండోమెంట్ అధి కారులు ఆలయ కమిటీపై ఉన్న మిస్టరీని తొలగించి



అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని భక్తజనం కోరుతున్నారు. ఇట్టి పునరుద్ధరణ కమిటీపై వివరణ కోసం జిల్లా ఎండోమెంట్ అసిసె ్టంట్ కమిషనర్ సునీతకి చరవాణి ద్వారా ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు. అలాగే ఆలయ కార్యనిర్వహధికారి అద్దంకి నాగేశ్వర్‌రావును ఆ కమిటీపై వివరణ కోరగా ఎండోమెంట్ ఉన్నతాధికారుల ను ండి పునరుద్ధరణ కమిటీని కొనసాగించాలని కానీ రద్దు పర్చినట్లుగాని ఎలాంటి ఆదేశాలు తమకు రాలేదని తెలిపారు.

# ఎఐటియుసి పోరాటం చేసి విజయం సాధించాం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని న్యాయ పోరాటం చేసిన ఎఐటియుసి విజయం సాధించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. కార్మిక క్షేత్రంలో జరుగుతున్న పోరాటానికి కార్మికులు సంపూర్ణ మద్ధతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. టిబిజికెఎస్‌కు సంబంధించిన పైరవీ చేసే పెద్ద స్థాయి నాయకులను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌లోకి తీసుకునే ప్రసక్తే లేదని ఆ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ స్పష్టం చేశారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి గుర్తింపు ఎన్నికలు నిర్వహించరాదని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పలుమార్లు ప్రయత్నిం చాయని, వాటి ప్రయత్నాలను ఉన్నత న్యాయస్థానం వమ్ము చేస్తూ షెడ్యూల్ ప్రకారమే గుర్తింపు ఎన్నికలు నిర్వహిం చాలని ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నాలు చేసినప్పటికీ కోర్టు తీర్పుతో న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. టిబిజికెఎస్‌కు సంబంధించిన నాయకులు రాజీనామా చేసి, తమ యూనియన్‌లోకి వస్తున్నట్లు సమాచారం ఉందని, అలాంటి నాయకులకు చోటు లేదని అన్నారు. కార్మిక సంక్షేమం కోసం పాటు పడే కింది స్థాయి నాయకులకు తమ యూనియన్‌లో చోటు ఉంటుందని, అలాంటి నాయకులు రావాలని ఆహ్వానించారు. తమ యూనియన్ అధికారంలోకి వస్తే కార్మిక సంక్షేమంతోపాటు సింగరేణి పరిరక్షణకు కృషి చేస్తామని, 45అంశాలతోపాటు ఇతర సమస్యలను మేనిఫెస్టోలో చేర్చామని, వీటిని అమలు పరిచేందుకు సాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 27న జరుగనున్న గుర్తింపు ఎన్నికల్లో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం ఉన్నారు.



## అర్థశాస్త్ర విభాగంలో వాల్యకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :**



కేయూ అర్థశాస్త్ర విభాగానికిచెందిన వాల్య లునావత్‌కు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ వాల్య "ఎకనామిక్ ఇన్క్వాలిటీ అండ్ పావర్టీ అమాంగ్ ట్రైబ్స్ ఎ స్టడీ" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య బి.సురేష్‌లాల్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. నర్సింహుల పేట మండలం పూసలతండా గ్రామానికి చెందిన డాక్టర్ వాల్య లునావత్ ప్రస్తుతం రంగసాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర ఆచార్యులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ వాల్యను విద్యార్థులు స్కాలర్స్, అధ్యాపకులు అభినందించారు.

## ప్రభుత్వ పాలన విభాగంలో రజనీకి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :**

కేయూ ప్రభుత్వ పాలన విభాగంలో కె.రజనీకి డాక్టరేట్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ప్రకటించారు. డాక్టర్ రజని అడ్మినిస్ట్రేటివ్ పర్ఫామెన్స్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్స్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ గర్ల్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య యాదగిరిరావు పర్యవేక్షణలో పూర్తిచేశారు. గోవిందరావుపేట గ్రామం, మండలానికి చెందిన డాక్టర్ కె.రజనిని విద్యార్థులు, స్కాలర్లు అధ్యాపకులు అభినందించారు.



## కేయూలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :**



కేయూ మ్యాథమెటిక్స్ విభా గంలో జాతీయ మ్యా థమెటిక్స్ దినోత్సవం సంద ర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలులర్పించి జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిట్ వరంగల్ ఆచార్యులు ఆచార్య కళాధర్ ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్వర్క్ ట్రీట్మెంట్ ఫర్ ఫ్లూయిడ్ ఫ్లో ప్రాబ్లం ఫిదా పీపీటీ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆచార్య మల్లారెడ్డి మాట్లాడుతూ రామానుజన్ మ్యాథమెటిక్స్ చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుమల, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ శర్మ డాక్టర్ సోమయ్య, డాక్టర్ రాధిక, డాక్టర్ అనిల్, డాక్టర్ మనీష్, డాక్టర్ విజయ్‌కుమార్, రంజిత్, పీహెచ్‌డీ స్కాలర్స్ ఎంఎస్సీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విమర్శించిన ఎఐటియుసియే దిగజారి చేరికలు జరిపారు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



ఎఐటియుసి నిన్నటి దాకా కొత్త సీసాలో పాత సారా అంటూ విమర్శలు చేసి, నేడు వారే దిగజారి చేరికలు జరిపారని, ఇదే వారి విధానమని, పైకి ఒకటి చెబుతూ చేసేది మరొటని, ఎఐటియుసితోనే సింగరేణిలో ప్రైవేటీకరణకు బీజం పడిందని ఐఎన్‌టియుసి నాయకులు దేవులపల్లి రాజేందర్, ఆరెపల్లి శ్రీనివాస్, సదానందం అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11, 2ఎ గనులపై జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్న, నూతన హక్కులు రావాలన్న అనుభవం ఉన్న ఐఎన్‌టియుసితోనే సాధ్యమని అన్నారు. ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్‌టియుసిని గెలిపించాలని కోరారు. అనంతరం 200 మంది యూనియన్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు గాదె సంపత్, సదానందం, బూర జగన్, నీరటి సాగర్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్ తదితరులున్నారు.

# దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

**తొర్రూరు,డిసెంబర్ 22,ప్రభాతవార్త**
దొంగతనం కేసులో వ్యక్తిని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు,చింతలపల్లి రోడ్ లో నివాసం ఉంటున్న మాదేటి వెంకట రాజ్యలక్ష్మి వారి బంధువుల రిసెప్షన్ నిమ్మితం ఖమ్మం వెల్లగా ఎవరో గుర్తు తెలియని దొగలు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువాలో ఉన్న నగదు దొంగళిచుకు వెళ్లారని రాజ్యలక్ష్మి దరశాస్తు మేరకు కేసు నమోదు చేసిన తొర్రూరు సిఐ సత్యనారాయణ దర్యాప్తు లో భాగంగా క్లూస్ టీం సహాయం తో నేరస్థలాన్ని క్షుణంగా పరిశీలించి ఆధారాలు సేకరించడం జరిగింది,అట్టి కేసులో దొంగతనం చేసిన మీసాల రవి తండ్రి ఏలీయా, 28 సంవత్స రాలు,మేడారం గ్రామం, నేరేడుచర్ల మండలం నల్గొండ జిల్లా అను వ్యక్తిని అరెస్ట్ చేసి దొంగ సొత్తు 3 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఇట్టి మీసాల రవి రాజేశ్వరి వారి భర్త అయినా సూర్యారావు కి బాగోగులు చూసుకోవడానికి ఒక ప్రైవేయెట్ సంస్థ ద్వారా కేర్ టేకర్గా వారి ఇంట్లో నాలుగు నెలల క్రితం చేరి,నమ్మకంగా ఉన్నట్లు నటించి దొంగతనానికి పాల్పడినాడు. పరిచయం లేని వ్యక్తులను పనిలో పెట్టుకునేటప్పుడు వారి గురించి పూర్తిగా ఎంక్వయిరీ చేసిన తర్వాతనే పనిలో పెట్టుకోవాలని,అపరిచిత వ్యక్తుల విషయంలో జాగ్రత్త ఉండాలని,ఇల్లు కిరాయికి ఇచ్చినపుడు కిరాయికి ఉండేవారి ఆధార్ కార్డ్స్ తీసుకోవాలని తెలిపినారు.అదేవిధంగా ఇళ్లలో ఎవరు అధిక మొత్తంలో డబ్బులు ఉంచుకోవద్దన్ని,బ్యాంక్స్ సేవలు వినియోగించు కోవాలని తెలిపినారు.ఈ కేస్ ని రెండు రోజులో చేదించిన సిఐ సత్యనారాయణ ని అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## జయముఖి కళాశాలలో సెమిక్రిస్మస్ వేడుకలు



**చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
స్థానిక ముగ్ధాంపురంలోని జయముఖి ఫార్మసి కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పుస్కరించుకొని కళాశాల ఆవరణంలో విద్యార్థులచే క్రీస్తు జన్మించిన పశువుల పాకను ఏర్పాటు చేసి విద్యుద్దీపాలు, బెలూన్లతో అలంకరించారు. అలాగే యేసు క్రీస్తు యొక్క జననం, ఆయన యొక్క గొప్ప తనంపై నాటిక రూపంలో ప్రదర్శించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యేసు క్రీస్తు చూపిన మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ను కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్రెడ్డి, అధ్యాపకులు అనిల్కుమార్, అశ్విన్కుమార్, ఎం.అనిల్, బస్వరాజు, స్మిత, అనూష పాల్గొన్నారు.

## గణితంపై ఆసక్తి పెంచుకోవాలి



**దుగ్గొండి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
విద్యార్థులకు గణితంపై మక్కువ పెంచి సులభంగా ఉపాధ్యాయులు బోధించాలని మండల విద్యాశాఖాధి ,కారి చదువుల సత్యనారాయణ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ గిర్నిబావి మహాత్మ జ్యోతిబాయి గురుకుల పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు ఎగ్జిబీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం అంటే భయపడవద్దన్నారు. సమాజంలో గణితం లేకుండా ఏమి సాధించలేరన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు సులభతరంగా బోధించాలన్నారు. శ్రీనివాస రామానుజన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే హైమద్, ఎం.ఎ. అజీజ్, జనార్ధన్, జమ్మిలాల్, సుశీల, కరుణ, అరుణ, సంధ్య, రజిని, మహేష్, వీరభద్రయ్య, శ్రీనివాస్, మధు, ప్రిన్సిపాల్ దేవేందర్, వెంకటేశ్వర్లు, సురేష్, సుకుమార్, సోమరాణి, ప్రభాకర్, రాజు, కోటి, కిరణ్, బషీర్, సునిత, అనిత, రమేష్, దేవేందర్, కృష్ణమూర్తి, సందీప్, ప్రేమలత, సతీష్,శేఖర్లు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
మండలంలోని అక్కల్దచెడ గ్రామంలో వార్డు సభ్యుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు ఆకుల అశోక్ తల్లి ఆకుల లక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు కాంగ్రెస్ కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మి మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూ.7800 అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్నాయక్, గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, ముత్యం భద్రయ్య, భూక్య సురేష్, పెద్దమ్మల రాజేందర్, ఈర్ల శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం ఢీకొని తీవ్రగాయాలు



**గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
వేగంగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి గూడూరులో జరిగింది. మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గోపగాని మహేందర్ ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని నర్సంపేట రోడ్డులో ఉన్న పెట్రోల్బంక్ సమీపంలో రోడ్డుపై ఉన్న మహేందర్ను నర్సంపేట వైపు నుండి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అంబులెన్స్లో గూడూరు సిహెచ్సికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి సీరియస్గా ఉండడంతో వెంటనే మహేందర్ను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికత్స అందిస్తున్నారు. కాగా ద్విచక్రవాహనదారుడిని పోలీస్స్టేషన్కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## కాంగ్రెస్ వరంగల్ జిల్లా మహిళా కార్యదర్శిగా తక్కలపల్లి ఉమాదేవి



**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మహిళా విభాగంలో వరంగల్ జిల్లా మహిళా కార్యదర్శిగా తక్కళ్లపెల్లి ఉమాదేవి సోమేశ్వర్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు నూనెల పద్మలను నియమిస్తున్నట్లు నియామక పత్రం జారీచేయగా జిల్లా అధ్యక్షురాలు కర్ణాటి పార్వతమ్మ తక్కలపల్లి ఉమాసోమేశ్వర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డికి ప్రత్యేక మొక్క కుండితో రేపటి వృక్షంగా భావిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నమ్మకంతో ఎంతో సమర్ధవంతంగా కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గ అభివృద్ధి స్థాయిలో పనిచేస్తానని అందరికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని నావంతుగా పనిచేస్తూ మహిళలు అందరిని సమిష్టిగా అభివృద్ధి వైపు నడిపిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యవక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళపెల్లి రవీందర్రావు, సునితరావు, ఓబీసీ ఇంచార్జి ఓర్సు తిరుపతి, నాడెం విజయ్కుమార్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహిళా సోదరీమణులు పాల్గొనగా కృతజ్ఞతలు తెలిపారు.

## రషీదు పొందడం వినియోగదారుడి హక్కు

**చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
మార్కెట్లో ఎలాంటి వస్తువు అయినా కొనుగోలు చేసినప్పుడు దానికి రషీదు పొందడం వినియోగదారుడి హక్కు అని వినియోగదారుల సంఘం ఫోరం బాద్యులు డాక్టర్ సింగ్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని మోడల్ పాఠశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ అనిల్కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కన్స్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో కన్స్యూమర్ క్లబ్ ఆవిర్భావ సభ ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మాట్లాడుతూ 2019లో వచ్చిన వినియోగదారుల చట్టం ఎంతో పటిష్టమైందన్నారు. ఎలాంటి వస్తువులు కొనుగోలు చేసినా దానికి రషీదు ఉంటేనే వినియోగదారుడికి హక్కు లభిస్తుందన్నారు. వస్తువు పాడైన నకిలీదైనా రషీదు ద్వారా కోర్టుకు వెళితే న్యాయం లభిస్తుందన్నారు. ఆన్లైన్ కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వినియోగదారుడు నష్టపోతే కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిఐసి అధ్యక్షుడు గిరగాని సుదర్శన్గౌడ్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ఎన్జీవోల కార్యదర్శి కోట డేవిడ్, బెజ్జంకి ప్రభాకర్, చేరాల సర్వేశం తదితరులు పాల్గొన్నారు.



## చెస్ టోర్నమెంట్కు కాకతీయ యూనివర్శిటి జట్టుకు దేవిక ఎంపిక



**ప్రభావార్త ప్రతినిధి-హన్మకొండ:**
రామచంద్రపురం గ్రామానికి చెందిన బోగోజు శ్రవణ్ రాజశ్రీ దంపతుల కుమార్తె దేవిక ఈ నెల 26 నుండి 30వ తేదీ వరకు చైన్నైలో చరిగే ఇంటర్ యూనివర్శిటీ సౌత్ జోన్ చెస్ టోర్నమెంట్కు కాకతీయ యూనివర్శిటీ జట్టుకు ఎంపికైనది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మనోజ్ కుమార్ మరియు వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు గ్రామ పంచాయతీ ఆఫీసులో దేవికను అభినందిస్తూ చెస్సులో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అడభినందించి సన్మానం చేశారు.కోచ్ నారాయణని కూడా అభినందించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేపెద్ది



**దుగ్గొండి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన కాట్లకోమల భద్రయ్య దంపతుల కుమారుడు ప్రవీణ్కుమార్ యమున వివాహము కోటగండి పీడీఆర్ గార్డెన్లో జరిగింది. శుక్రవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్రావు, నల్లబెల్లి ఎంపిపి ఉడ్గుల సునిత ప్రవీణ్కుమార్, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్కుమార్, ఎంపిటిసిలు సుమన్, డా.లెక్కల విద్యాసాగర్రెడ్డి, మోర్తాల రాజు, పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గణితంపై పట్టు అవసరం

**-ప్రధానోపాధ్యాయుడు ఒంటేరు చంద్రశేఖర్**

**రేగొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

గణితంలో విద్యార్థులు మంచి నైపుణ్యాలు సాధించినట్లయితే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలను అయినా పురస్కరించుకుంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఒంటేరు చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..శ్రీనివాస రామానుజన్ చిన్నతనంలోనే గణితంపై అనేక సమస్యలను సాధన చేసి తను ఉపాధ్యాయులను ప్రశ్నించే స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. విద్యార్థులు గణితంపై ఏకాగ్రత పెట్టి పట్టు సాధించాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు గణితంపై తయారు చేసిన గణిత బోధన సామాగ్రి మేళాను ప్రదర్శించారు. క్విజ్ పోటీలు, ముగ్గుల పోటీలు, ఉపన్యాస పోటీలను



నిర్వహించారు. ఈకార్యక్రమంలో గిరీధర్ కృష్ణ, కుమారస్వామి, శ్రీధర్, దామోదర్, కోటిలింగం, కల్పనా, శిరీష, రజిత, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## విత్తనాలు నాటి ఎక్కువ మొత్తంలో మొలకెత్తేలా చూసుకోవాలి

**-కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**



**కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మడంలంలోని వివిధ గ్రామ పంచాయతీల నర్సరీలను కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ పరిశీలించి మండలంలో 2023-24సంవత్సరానికి గాను 24గ్రామ పంచాయతీలలో 2,40,000బ్యాగులలో ఎర్రమట్టి, ఎరువులను కలిపి నింపాలని సూచించారు. ఎర్రమట్టి, ఎరువులను సరియైన మోతాదులో జల్లెడ పట్టి కలిపి ఫాలితినన బ్యాగులలో నింపాలని చెప్పారు. 1000బ్యాగులకు ఒక బెడ్ తయారు చేసి ఒక్కొక్క బెడ్‌కు మధ్య కనీసం ఒక మీటరు దూరం ఉండేలా జాగ్రత్తపడాలని సూచించారు. అలాగే అవసరమైన విత్తనాలు తెప్పించి ఆ విత్తనాలు తెప్పించి వాటిని నాటి అవి ఎక్కువ మొత్తంలో మొలకెత్తెల చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి నర్సరీలో ఉదయం, సాయంత్రం మాత్రమే షవర్ ద్వారా వాటర్ పట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏపిఓ నేరడ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రామానుజన్‌లాంటి మేధావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి

**-వివేకానంద కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు**

**-వివేకానందలో శ్రీనివాస రామానుజన్ జయమంతి వేడుకలు**

**కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని వివేకానంద పాఠశాలలో 'గణితశాస్త్ర' శాస్త్రజ్ఞుడైన శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు గణిత శాస్త్రానికి సంబంధించిన అంశాలలో క్విజ్ పోటీలను నిర్వహించగా ప్రథమ బహుమతి విష్ణువర్ధన్ గ్రూపు కైవసం చేసుకోగా ద్వితీయ



బహుమతి డి.రాజశేఖర్ గ్రూపు కైవసం చేసుకుంది. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపాల్ వందన అందజేసి మాట్లాడారు. గణితశాస్త్రమనేది జీవితంలో ఒక భాగమని, కష్టంగా భావించకుండా ఇష్టపడితే గణితంలో సులువుగా అర్థమవుతుందని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. శ్రీనివాస రామానుజన్ లాంటి మేధావులను, మహనీయులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని, పిల్లల అభివృద్ధిని చూసి తల్లిదండ్రులు గర్వించే విధంగా ఎదుగాలనీ భగవంతున్నీ కోరుతున్నట్లు ప్రకటి ంచారు. ఈకార్యక్రమం సందర్భంగా గణితశాస్త్ర ఉపాధ్యాయులైన నాగరాజు, హరిప్రసాద్, మునిందర్‌లను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు భద్రత కోసం షీటీములను వినియోగించుకోండి

**రేగొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

మహిళల భద్రత కోసం ప్రభుత్వము షీ టీములు ఏర్పాటు చేసిందని, వీటిని ఉపయోగించుకున్నట్లయితే ప్రమాదం నుండి రక్షణ పొందుతారని షీ టీం హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర పటేల్ తెలియజేశారు. శుక్రవారం గోరి కొత్తపల్లి మండలం జగ్గయ్యపేట పాఠశాలలో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో బాలికల విషయంలో ఈవ్‌టీజింగ్,



సైబర్ నేరాల గూర్చి వివర్గఆ తెలియజేశారు. ఇలాంటి నేరాలు జరుగకుండా ఉండాలంటే భద్రత కోసం మాకు సమాచారం వాట్సప్ నంబర్ 8712658162ద్వారా ఇవ్వవచ్చని, మీరు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ఉండటానికి మేము మీ విషయాలను గోప్యంగా ఉంచుతామని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిధర్ కృష్ణ, కుమారస్వామి, శ్రీధర్, దామోదర్, కోటిలింగం, కల్పన, శిరీష, రజిత, ప్రసాద్, షీటీం సిబ్బంది సాధిక్ అలి, దేవేంద్ర, నరేష్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ ఉద్యోగులు



**గణపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

నూతనంగా ఎన్నికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును గణపురం మండలం యంపిడిఓ లెక్కల అరుంధతి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు.వారియొక్క సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా ఉద్యోగులందరూ ప్రత్యేక శ్రద్ధగా పని చేయాలన్నారు. జయశంకర్ భూపాలపల్లిలోనే గణపురం మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలన్నారు. ఈనెల 28నుండి ప్రారంభమయ్యే గ్రామసభ సమావేశాలను సజావుగా జరిపి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కావటి రజిత-రవీందర్, వైస్ ఎంపిపి విడుదనేని అశోక్, సర్పంచ్ గండ్ర ఆగమరావు, పంచాయతీ కార్యదర్శులు విజేందర్, నాగమణి, రమేష్, నవీన్, హేమంత్, శ్రీకాంత్, నరేష్, షఫీ, రాజు. గౌతమి, దివ్య, శ్రావణి, సరిత, శరత్, రాకేష్, సీనీయర్ అసిస్టెంట్ శ్యామ్, టైపిస్టు రమాకంత్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



**కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

కాటారం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో శుక్రవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గణిత శాస్త్ర నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ చల్ల సునీత రచించిన రంగు రంగుల గణితం అనే పాటను వర్షిణి బృందం ఆలపించారు. ఎక్కాలపై కామెడీ స్కిట్‌ని కీర్తన బృందం ప్రదర్శించారు. భాగ ‿హారం పాట గుణకారం పాటలపై నృత్యాలు జరుపుకున్నారు. గణితశాస్త్ర గొప్పదనం గూర్చి చల్ల సునీత ఉపన్యసించారు. కార్యక్రమంలో శ్రీలత, దివ్య(గణిత ఉపాధ్యాయినీలు), రాజ మణి, విజయ, నళిని, లక్ష్మీ, స్వప్న, నాజియా, మణిమాల, కవిత, శిరీష, సరితలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల మండల అధ్యక్షురాలిగా ముకిరాల విజయ

**చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

చిట్యాల మండల రేషన్ డీలర్ల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ముకిరాల విజయ-శ్రీనివాస రావు, ఉపాధ్యక్షుడిగా దూడపాక సాంభయ్య, ప్రధాన కార్యదర్శిగా బోల్లేపల్లి దేవేంద్ర, కోశాధికారిగా వెలకంటి ఉమాదేవి, ప్రచార కార్యదర్శిగా మాదాసు భద్రమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షురాలు ముకిరాల విజయ తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని 26మంది రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



# మెడికేర్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

-విజయవంతంగా నిర్వహించిన మెడికేర్ ఆసుపత్రి బృందం

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ హంటర్‌రోడ్డులోని ఫాదర్ కొలంబో వైద్య కళాశాల, మెడికేర్ హాస్పిటల్‌లో వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. శుక్రవారం కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన 65 సంవత్సరాల వృద్ధురాలు తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతూ మెడికేర్ ఆసుపత్రిలో చేరింది. సిటీ స్కానింగ్ చేసిన వైద్యులు కడుపులో ఏడున్నర కిలోల అతిపెద్ద కణితిని గుర్తించారు. ఈ భారీ కణితిని గైనకాలజీ జనరల్ విభాగానికి చెందిన వైద్యులు ఓపెన్ సర్జరీ ద్వారా కడుపులో ఉన్న ఏడున్నర కిలోల కణితిని తొలగించారు. ఈ చికిత్సలో గైనకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ సంధ్యారాణి బృందం, జనరల్ సర్జన్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి ఈ చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సర్జరిని విజయవంతం చేసిన





డాక్టర్స్ బృందాన్ని కేఆర్ ఆసుపత్రి డైరెక్టర్ సూప రింటెండెంట్ చిన్న పుర్రెడ్డి, డాక్టర్ బిల్లా మహేం దర్‌రెడ్డిలు, డాక్టర్ల యొక్క బృందాన్ని అభిన ందించారు. ఈ చికిత్స ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యాధిక వైద్య సేవలు అందు బాటులో ఉన్నాయని నిరూపించారు. కేర్ ఆసుపత్రిలో ఈఎన్‌టి గైనకాలజీ జనరల్ సర్జన్ ఆర్థోకార్డియాలజీ జనరల్ మెడిసిన్, పల్మనాలజీ విభాగాల్లో ఉచితంగా ఓపీ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ఉచిత ఫిజియో థెరఫి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని కేర్ ఆసుపత్రి డైరెక్టర్లు, వైద్యులు తెలిపారు.




## ప్రైయివేట్ విద్యాసంస్థల్లో పనిచేసే అధ్యాపకులకు సంక్షేమ చట్టం తీసుకురావాలి



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే అధ్యాపకులకు సంక్షేమ చట్టం తీసుకురావాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. న్యాయవాద సంక్షేమ నిధి వలె, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం వలె పార్లమెంట్‌లో ప్రైవేట్ అధ్యాపకులకు కూడా సంక్షేమ చట్టం చేయాలని అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో బాలసముద్రంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల యొక్క ఇన్సూరెన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఇన్సూరెన్స్ ద్వారా భవన నిర్మాణ కార్మికుడు కుటుంబానికి భరోసా ఇస్తుందని కార్మికులకు తెలిపారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ప్రైవేట్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. 52 శాతం విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా ఛైర్మన్ సుందర్‌రాజ్, సీనియర్ నాయకులు శోభన్, నయీం, చింతల యాదగిరి, కార్పొరేటర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు పాత్రికేయులకు అందించాలి..!

-అక్రిడేషన్‌లు, సొంత ఇల్లు, స్థలాలు ఇవ్వాలి

పరకాల-ప్రభాతవార్త:

పత్రికల నుంచి ఎలాంటి పారితోషకం తీసుకోకుండా విధులు నిర్వహిస్తున్న వారికి సంక్షేమ ఫలాలు అందించాలని పరకాల ప్రాంత పాత్రికేయులు కోరుతున్నారు. ప్రధానంగా ఓం ప్రథమంగా జర్నలిస్టులందరికీ అక్రిడేషన్‌లు అందించాలని చెబుతున్నారు. గతంలో ఇండ్ల స్థలాలు ఇచ్చిన వారికి ఇండ్లు మంజూరు చేయడంలో గత ప్రభుత్వాలు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టుకు తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ఇండ్ల స్థలాలు మంజూరు చేశారు. తదనంతరం బిఆర్‌ఎస్ ప్రభుత్వ ఇండ్లను నిర్మించి ఇస్తామని దరఖాస్తులు చేసుకొమ్మని బుట్టదాఖలు చేశారు. ఇప్పటికి పాత్రికేయ వృత్తిలో చేరిన వారికి నివేశన స్థలాలు లేవు. వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఆరు గ్యారంటీలలో భాగంగా అమలు చేస్తున్న పథకాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మారింది. ఈ నేపథ్యంలో పాత్రికేయులకు కూడా అక్రిడేషన్ ఇచ్చి బస్ పాసులు అందించాలని కోరుతున్నారు. ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేస్తున్న పాత్రికేయులకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనతో చాలామంది పాత్రికేయులకు అక్రిడేషన్ ఇవ్వకుండా రద్దు చేశారు. ాలు అందకుండా చూడాలని అప్పటి ముఖ్యమంత్రియే స్వయంగా ప్రకటించడం గమనార్హం.

**ఎమ్మెల్యే గారూ...పాత్రికేయుల పట్ల దృష్టి పెట్టండి!**

మూడు పర్యాయాలుగా అనుభవం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాత్రికేయుల సమస్యల పట్ల దృష్టి సారించాలని కోరుతున్నారు. ప్రధానంగా అక్రిడేషన్‌లు, ఇంటి నిర్మాణానికి నిధులు, ఇంటి స్థలాలు అందించాలని కోరుతున్నారు. ఎలాంటి వేతనాలు లేకుండా స్వచ్ఛందంగా పాత్రికేయ వృత్తిని కొనసాగిస్తున్న తమని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



పర్వతగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

పర్వతగిరిలోని విస్డం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలు ప్రదర్శించి గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ మాట్లా డుతూ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు శ్రీనివాసరామానుజన్ అన్నారు. అతడు భారతీయుడు కావడం మనకందరికీ ఎంతో గర్వకారణమన్నారు. అతని జన్మ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభిన ందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు స్రవంతి, సాహిత్య, శ్రీలేఖ, డైరెక్టర్లు, సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని తరిమికొడతారు

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో దేశ ప్రజలు బిజెపినే తరిమి కొడతారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల పార్లమెంట్ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఇండియా కూటమి పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అది . కార పార్టీని ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతో ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కల్గించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, సిపిఐ రాష్ట్ర సభ్యులు మంద సదాలక్ష్మి, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్లపై రాయితీలు విధించిన పోలీస్ శాఖ



ప్రభాతవార్త- సుబేదారి:

పెండింగ్ చలాన్లు కట్టలేక వాహనదారులు తోపడు బండ్లు వ్యాపారులు అనేక ఇబ్బందులు పడ్డారు. వాహనదారుల విజ్ఞప్తులను గమనించిన పోలీస్‌శాఖ డిసెంబర్ 30 లోపు పెండింగ్ చలాన్లు చెల్లించేవారికి ప్రత్యేక రాయితీలను ప్రకటిం చిందని దీనిలో ఆర్టీసి బస్సులు, తోపుడు బండ్లపై 90 శాతం, టవిలర్లపై 80 శాతం, ఆటోలు, ఫోర్‌విల్లర్లపై 60 శాతం భారీ వాహనాలపై 50 శాతం రాయితీలను ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్రంలో రెండు కోట్లకు పైగానే చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పెండింగ్ చలాన్ల చెల్లించాలని పోలీస్ శాఖ పేర్కొన్నారు.

## ప్రభుత్వ బాలసదన్‌లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

సుబేదారిలోని ప్రభుత్వ బాలిక సదన్‌లో క్రిస్టమస్‌ను పురష్కరించుకొని శుక్రవారం సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇక్కడ ఉన్న పిల్లలుకేవలం అనాథలే కాదు సింగిల్ పేరెంట్, విడాకులు తీసుకున్న తల్లిదండ్రుల పిల్లలు కూడా ఉన్నారు అని, ప్రభుత్వం ద్వారానే ఈ సదన్ నడిపిస్తున్నామని వారి ఉజ్వల భవిష్యత్తుకి దగ్గర్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకి పంపిస్తూ విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి మధురిమ, చిల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డా. పరికి సుధాకర్, రాజేంద్రప్రసాద్, డిసిపిఐ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ కళాకారులం

-రూ. 6 వేలు పింఛన్‌తో ఆదుకోండి!

-రాష్ట్ర వృద్ధ కళాకారుల వినతి

పరకాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద వృద్ధ కళాకారులమైన తమను ఆదుకోవాలని రాష్ట్ర వృద్ధ కళాకారులు వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్రా భాషా సాంస్కృతిక డైరెక్టర్కు వినతిపత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు. తమ ఆట పాటలతో ప్రజలను చైతన్యపరచడంలో కీలకపాత్ర పోషించామని వివరం చారు. తెలంగాణ ప్రాంత ఉద్యమంలో తాము రగిల్చిన చైతన్య జ్యోతితో చదివించినా సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం 80 సంవత్సరాల వయస్సు పైబడి పని పాట లేక చేతగాని స్థితిలో ఉన్నామని విన్నవించారు. ఇప్పటివరకు రవీంద్రభారతి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక డైరెక్టర్ కార్యాలయం నుంచి రూ. 3వేల పింఛన్ అందించగా, 5 నెలల నుంచి పింఛన్ రావడం లేదని వివరించారు. కాగా బకాయి పెన్షన్‌తో పాటు నెలకు రూ. 6వేల చొప్పున పెంచి ఇవ్వాలని శాఖ డైరెక్టర్‌ను కోరారు. ఈ మేరకు నరసింహ, సాంబ య్య, సమ్మయ్య, భిక్షపతి, నాగేశ్వరరావు, మొగిలి, వెంకటయ్య విజ్ఞప్తి చేశారు.

# సెయింట్ మేరీస్ స్కూల్‌లో గణితశాస్త్ర సంబరాలు

-గణిత ఎగ్జిబిట్స్‌తో విద్యార్థుల ప్రదర్శన

-సందర్శించిన విద్యార్థుల తల్లిదండ్రులు

హసన్‌పర్తి ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 1వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో శుక్రవారం గణిత శాస్త్ర సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. గణిత శాస్త్రంలో ఎన్నో ఆవిష్కరణలు చేసిన రామానుజం జన్మదినాన్ని గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో సెంట్ మేరీస్ హై స్కూల్‌లో గత మూడు రోజులుగా విద్యార్థులు గణిత శాస్త్రాన్ని ఉపయోగించుకొని అనేక ఎగ్జిబిట్స్‌ని రూపొందించడం జరిగిందని గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్,



లక్ష్మీనారాయణ, రజిని కీర్తన, మమతలో తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ని శుక్రవారం పాఠశాల ఆవరణలో ప్రదర్శించడం జరిగింది. వీటిని పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించి విద్యార్థుల నైపుణ్యాన్ని అభినంధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గణితశాస్త్రం మానవ జీవితంలో ముడిపడి ఉందని, నేడు టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందడానికి గణితం ముఖ్య కారణమని గుర్తు చేశారు. గణితం లేని మానవ జీవితాన్ని ఊహించలేమని అన్నారు. ప్రతి విద్యార్థి గణితం పట్ల మక్కువను పెంచుకొని తన జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు సందర్శకులను అబ్బురపరచాయి. ముఖ్యంగా అమ్మాయిలు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో పాఠశాల యజమాన్యం వెలిగేటి కల్పనా రెడ్డి, బద్రి నారాయణ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, ఎలుక రాజు సదానందం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ పోటీదారులకు టీ షర్టులు అందజేత

ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

ములుగు సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటకు సైక్లింగ్ పోటీలకు వెళ్తున్న పోటీదారులకు సైక్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్ టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా నుండి పోటీలో పాల్గొనేందుకు వెళ్తున్న వారికి తన స్వంత ఖర్చులతో టీ షర్టులు అందజేస్తున్నట్లు తెలిపారు. పోటీలో జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆయన పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోడ రఘు, కోయిల రాంబాబు, రాజు, రాజేందర్,



శ్రావణ్, ఎన్ఎస్ జిల్లా నాయకులు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దైవదర్శనానికి వెళ్తూ అనంతలోకాలకు..!

-ఎల్కతుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

-కారును ఢీ కొట్టిన లారీ

-వేములవాడ దర్శనానికి వెళ్తూ ప్రమాదంలో నలుగురు మృతి

ప్రభాతవార్త, ఎల్కతుర్తి :

మండలంలోని పెంచికల్ పేట్ గ్రామం నేషనల్ హైవే నందు సుమారు 3 గంటల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన వ్యక్తులు గురువారం రాత్రి ఇంటి వద్ద నుండి వేములవాడ దైవ దర్శనానికి వెళ్తుండగా శుక్రవారం ఉదయం 3 గంటలకు ఇన్నోవా 5సీప 4444 అనే నెంబర్ గల కారు కరీంనగర్ నుండి వరంగల్‌కు వెళ్తున్న 07టీఎస్1466 అనే నెంబర్ లారీ ఎల్కతుర్తి మండలం పెంచికల్పేట్ వద్ద ఎదురు ఎదురుగా వచ్చి ఢీ కొనగా కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడిక్కడే మృతిచెందారు. ఈ ఘటనలో ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన మంతెన కాంతయ్య (70), మంతెన శంకర్ (60), మంతెన భరత్ (29), మంతెన రేణుక (60), మంతెన భార్గవ్ (30), మంతెన శ్రీదేవి (50) మృతిచెందిన వారితో పాటు తీవ్ర గాయాలైన వారిని వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించి క్షతగాత్రులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మృతిచెందిన వారిని ఎంజీఎంకు మార్చురీలో ఉంచినట్లు స్థానిక ఎస్సై తెలిపారు. మృతిచెందిన కుటుంబీకులు సంబంధించిన బంధువుల ఆర్తనాదాలు ఎంజీఎం ఆవరణలో మిన్నంటాయి. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతిచెందిన వారు మంతెన శంకర్, మంతెన భరత్, మంతెన కాంతయ్య, మంతెన చందన్నలు కాగా వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. ఈ ఘటనతో ఏటూరునాగారం గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.



-సంఘటన స్థలంలో నిత్యం యాక్సిడెంట్లు

పెంచికల్పేట్ నుండి వల్భాపూర్లో నిత్యం యాక్సిడెంట్లు జరుగుతూనే ఉంటాయి. ఆ ప్రాంతంలో నేల ఒక్కసారిగా జారడం వల్ల వాహనదారులు చనిపోతున్న క్రమంలో ప్రమాద మార్గం అనేది సూచిక ఏర్పాటు చేయల్సిన అవ సరం ఉన్నదని స్థానికులు తెలియజేస్తు న్నారు. అధికార యంత్రాంగం సూచిక ఏర్పాటు చేసి ప్రమాదాల నుండి రక్షించాలని పలుపురు కోరు తున్నారు. ప్రమాదాలు జరుగుతుండగా వాహ నదారులు, బాటసారులు, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు. ప్రమాదా లకు మారుపేరు అడ్డాగా మారిందని, సంఘటన స్థలంలో ఎలాంటి రోడ్డు ఇరువైపులా చెట్లు పొదలు లేకపోయినా నిత్యం పేంచికల్ పేట్, వల్బపూర్ ఆ ప్రాంతంలో యాక్సిడెంట్‌లు జరగడం గమనార్హం.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి పడిపూజ గురువారం ఘనంగా జరిగింది. అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజను గురు స్వామి శ్రీ చక్రవర్తుల పురుషోత్తమ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు, పండ్ల రసాలు, సుంగధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అయ్యప్పస్వామి పడి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి ఆది వనజ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, ఎంపీపీ గంగం స్వరూపామహేష్, సర్పంచ్ తర్రె ప్రభలత



మనోహర్, ఎంపీటీసీ మంచె లావణ్యారాజే శంలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 100 మంది అయ్యప్ప మాలాధారణ భక్తుల స్వామియే శరణ గోషణతో ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో అల్లాడి రమేష్, దయ్యాల కమలాకర్, బండారి నర్సయ్య, బాబా, మాడిశెట్టి ఆనందం, మేకల రాజేందర్, మాడిశెట్టి అభిలాష్, గడ్డం శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నేతకాని సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



ఏటూర్‌నాగారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో తెలంగాణ ఏజెన్సీ నేతకాని కుల హక్కుల పోరాట సంఘం జిల్లా కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో నేతకాని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్‌నేతకాని ముఖ్య అతిథులుగా పాల్గొని జిల్లా, అధ్యక్ష, కార్యదర్శులను నియమించారు. జిల్లా అధ్యక్షులుగా జనగం దుర్గారావు నేతకాని, జిల్లా ఉపాధ్యక్షులుగా కావిరి నర్సింహారావు నేతకాని, జిల్లా జాయింట్ సెక్రటరీగా దుర్గం శ్రావణ్ కుమార్ నేతకానిలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన నేతకాని జిల్లా అధ్యక్షుడు దుర్గారావు నేతకాని మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు బాధ్యతను అప్పగించినందుకు సంఘంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడానికి, అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారు సంఘం పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## వీరభద్రుని హుండీ ఆదాయం నాలుగు లక్షలు



భీమదేవరపల్లి ప్రభాతవార్త:

తెలంగాణలో ప్రసిద్దిగాంచిన వీరభద్రుడు దేవాలయ హుండి లెక్కింపు జరిగిందని ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. శుక్రవారం వరంగల్ జోన్ దేవాలయ ఇన్సెక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో హుండి లెక్కింపు రూ.4లక్షల 19వేల 710లు ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు వీరభద్రయ్య రమేష్ సిబ్బంది సంజీవరావు రామకృష్ణారావు రవీందర్ శ్రీధర్ సందీప్ రాజు బిక్షపతి సరస్వతి సేవా సమితి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ జాతర దుకాణం వేలంపాటలు

భీమదేవరపల్లి, ప్రభాతవార్త ::



కొత్తకొండ వీరభద్ర జాతర దుకాణాల వేలంపాటలు నిర్వహించారు. శుక్రవారం రోజున వరంగల్ డివిజన్ దేవాలయ శాఖ అధికారి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పుట్నాలు, ప్యాలాలు, ఇప్పుల ప్రభాకర్ రూ.1,50,000కు అమ్ముకునే హక్కు పొందగా పూదరి రవీందర్ పార్కింగ్ రూ.45వేలకు హక్కున పొందగా తింటూ సామాగ్రి సప్లై బుర్ర సమ్మయ్య సీల్డ్ కొటేషన్ వేలం ద్వారా రూ.88వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్‌రావు, సిబ్బంది, వేలంపాట దారులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కేసముద్రం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం డిమాండ్ చేసారు. కేసముద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ ప్రభుత్వమైనా కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాల్లో సంక్షేమ బోర్డుల అడ్వయిజరీ కమిటీలను వేయాలని, మండలాల్లోని కార్మికుల అడ్డాలలో మరుగుదొడ్లు, మూత్రశాలల సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికశాఖపై పూర్తి అవగాహన ఉన్నవారికే ఆ శాఖ మంత్రి పదవిని ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. అర్హులైన కార్మికులకు ద్విచక్రవాహనాలు ప్రభుత్వం ఉచితంగా అందజేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ములక మురళి, శ్రీనివాస్, మల్లేషం, వెంకటస్వామి, రామ్మూర్తి, వెంకన్నచ కట్టయ్య, కన్నయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో జాతీయ గణిత దినోత్సవం



కేసముద్రం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

కేసముద్రం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాలలో గణిత నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం బి రాజు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, సదయ్య, మదన మోహన్, కృష్ణవేణి, శ్రీనివాస్, సురేష్, శ్రీవిద్య, భద్రాసింగ్, సత్యనారాయణ, జుబేర్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



కొత్తగూడ డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని పోగుళ్ళపల్లి గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు అధ్యక్షతన శ్రీనివాస రామనుజన్ 137 వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణత దినోత్సవం ఘనంగా నిర్వహించి విద్యార్థులతో గణిత రంగోలి, వక్తృత్వం పోటీలు నిర్వహించి మహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ భాస్కర్, ఎన్ సుమన్, రాజ్‌కుమార్, వాసం నర్సయ్య, సాంబయ్య, రాంబాబు, జమ్మిలాల్, రాణీ, బేబి, కొమురయ్య, ఆనంద్, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

# క్రషర్ పేలుళ్ల ఆరోపణలపై విచారణ

గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని నెక్కొండ రోడ్డులో అయోధ్యాపురం సమీపంలోని బోడగుట్ట వద్ద నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్‌లో బాంబు పేలుళ్ల కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు గాజులగట్టు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ అశోక్‌కుమార్, మైనింగ్ ఎడి రవీందర్, ఐబి ఇఇ సమ్మిరెడ్డి, వ్యవసాయాధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్రషర్ ప్రాంతానికి చేరుకున్న ఈ అధికారులు క్రషర్ ప్రాంగణాన్ని, నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదు దారులతో మాట్లాడి వారు చెప్పే విశయాలను నోట్ చేసుకున్నారు. అదేవిధంగా రాళ్లు ఎగిరి పడి ధ్వంసమైనట్లు ఆరోపిస్తున్న పంట చేలను, గోడలు పగుళ్ల చూపినట్లు ఆరోపించిన గృహాలను అధికారులు పరిశీలించారు. కాగా తమ విచారణ నివేదికలను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని గ్రామస్తులకు అధికారులు వివరించినట్లు తెలిసింది.

## శారీరక మరియు వినికిడి లోపం యువతకు శిక్షణ

కొత్తగూడ డిసెంబర్ 22 ప్రభాతవార్త

కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం చే ఘణ కంప్యూటర్ ఎడ్యూకేషనల్ సొసైటి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో దివ్యాంగులకు శారీరక మరియు వినికిడి లోపం యువతీ, యువకులకు వయస్సు 16 నుండి 50 సంవత్సరాలు కలిగిన వారికి ఉచిత శిక్షణ యరియు హాస్టల్ వసతి కల్పించబడును శిక్షణ 45 రోజులు ఉంటుందని, డాటా ఎంట్రి ఆపరేటర్, రిటైల్ సేల్స్ అసోసియేట్ శిక్షణ ఇచ్చి రూ.5000లు వారి యొక్క బ్యాంకు అకౌంట్‌కు ప్రభుత్వము చెల్లించబడు మరియు ఉపాది కల్పించబడి ఎన్ఎస్ డిసి సర్టిఫికేట్ ఇవ్వబడును ఈ శిక్షణకు 10 వ తరగతి పాస్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, వికలాంగుల సర్టిఫికేట్, యూడిఐడీకార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్‌లతోపాటు 3 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకొని రావాలని డైరెక్టర్ పొడిశెట్టి సురేష్ తెలిపారు. మరిన్ని వివరాలకు 6304332462 సంప్రదించాలని కోరారు.

## మంత్రిని కలిసిన దుబ్బగూడెం వాసులు

గంగారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం రాష్ట్ర మంత్రి ధనసరి అనసూర్యసీతక్కను మర్యాద పూర్వకంగా కలిసారు. హైదరాబాద్ తరలివెళ్లిన గ్రామస్తులు సీతక్కను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తమ గ్రామ పంచాయతీని ములుగు జిల్లాలో కలపా లని విజ్ఞప్తి చేసారు. గ్రామపంచాయతి చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని మంత్రికి అందజేసారు. ఈ కార్యక్రమంలో సువర్ణపాక రమేష్, ఈసం కాంతారావు, జనగం వెంకన్న, సువర్ణపాక లక్ష్మయ్య, ఈక ఎర్రయ్య, కల్తి సమ్మయ్య, కల్తి శేఖర్, పాపారావు, వడ్లకొండ శ్రీను, నరేందర్, వీరస్వామి, రమేష్, సారయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో మావోల బంద్ ప్రశాంతం

గంగారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా మావోయిస్టులు ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం ఏజెన్సీలోని గంగారం మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్ సందర్భంగా మండలానికి నిత్యం నడిచే ఆర్టీసి బస్సులు, ప్రైవేటు వాహనాలు శుక్రవారం రోడ్లపైకి రాలేదు, దీంతో ప్రజలు గ్రామాల్లోనే ఉండిపోయారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## కారుణ్యజ్యోతిలో ఘనంగా గణిత దినోత్సవం



నల్లబెల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

నల్లబెల్లి కారుణ్యజ్యోతి పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఉషారాణి దీపాలంకరణ చేసి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. విద్యార్థులకు క్విజ్, ఉపాన్యాస పోటీలు పెట్టారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కరస్పాండెంట్, మరియాదాసు, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, గణిత ఉపాధ్యాయులు, అజైబాబు, సాంబమూర్తి, రమ, జీవన తదితరులు పాల్గొన్నారు.

**జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో..**

గణిత శాస్త్రవేత్త శ్రీరామానుజన్ జయంతి సందర్భంగా జడ్పిహెచ్ఎస్ నల్లబెల్లి పాఠశాలలో హెచ్ఎంం వసంత అధ్యక్షతన గణితంలోని ఆకృతులతో ముగ్గులపోటీ, క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పద్మజ, కుమారస్వామి, ఇతర ఉపాధ్యాయులు స్వర్ణలత, శ్రీధర్ బాబు, బుచ్చన్న, మోహన్‌లాల్, భద్రీనాథ్ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయి

- గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్



ప్రభాతవార్త– సుబేదారి:

హన్మకొండలోని జెఎన్ఎస్ గ్రౌండ్‌లో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండో రోజు జరుగుతున్న కబడ్డీ పోటీలకు గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆనందాన్ని ఇస్తాయని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అజీజ్‌ఖాన్‌తో పాటు జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్‌నాయక్, నెట్‌బాల్ సెక్రటరి కందుల, ఉమ్మడి వరంగల్ జిల్లా కబడ్డీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీ ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గం

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, పార్లమెంట్ ప్రతిపక్ష పార్టీల ఎంపీలను అకారణంగా పార్లమెంట్ నుండి సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాటాడుతూ పార్లమెంట్‌లో భద్రత వైఫల్యంపై కేంద్ర హోమ్ మంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేసినందుకు పార్లమెంట్ ఉభయ సభల్లో ఎంపిలపై సస్పెన్షన్ దారుణమని డిసెంబర్ 13న



లోక్ సభలోకి చొరబడ్డ వారికి పాస్‌లు ఇచ్చిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహాపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా హోమ్ శాఖామంత్రి ప్రకటనను కోరిన ఇండియా కూటమి ప్రతిపక్ష పార్టీ ఎంపిలను సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్షం లేకుండా పార్లమెంట్‌లో మోడీ సర్కార్ కీలక చట్టాలను ఎలాంటి చర్చలేకుండా ఇష్టం వచ్చినట్లు ఆమోదించుకోవచ్చని మోడి ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేసిందన్నారు. ఎంపిలను సస్పెండ్ చేయడం ద్వారా మొత్తం ప్రజాస్వామిక సంప్రదాయాలను మోడి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ప్రభుత్వ నియంతృత్వం పరాకాష్టకు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ, రజాలి, టిపిసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మిర్జా అజీజు ల్లాబేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, టిపిసిసి ఓబిసి డిపార్టుమెంట్ కార్యదర్శి పులి రాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు గణిత భావనలను అన్వయించుకోవాలి

మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్22,ప్రభాతవార్త

విద్యార్థులు గణిత భావనలను తమ నిజజీవితంలో అన్వయించుకోవాలని మాధవపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంకా బద్రి నారాయణ అన్నారు. శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనా విధానాలను, పిల్లల్లో కచ్చితత్వాన్ని, వేగంగా పనిచేసే తత్వాన్ని, జీవన నైపుణ్యాల మెరుగుదలకు, పిల్లల్లో క్రమశిక్షణ అభివృద్ధికి అన్నిశాస్త్రాలతో సంబంధం ఉన్నటువంటి గణిత శాస్త్ర బోధన అవసరమన్నారు. ముఖ్యంగా జీవిత లక్ష్యాల సాఫల్యతకు గణితం అనివార్యమన్నారు. శ్రీనివాస రామానుజన్ జీవిత విషయాలతో పాటు నిత్య జీవితంలో గణితం ద్వారా తార్కిక ఆలోచన, క్రమశిక్షణ లాంటి విషయాలను అన్వయించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, దుర్గయ్య, నాగరాణి, ప్రవీణ్‌కుమార్, రాజేందర్‌లు పాల్గొన్నారు.కాగా మండలంలోని అమనగల్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి, గుగులోతు సత్యశంకర్‌ల ఆధ్వర్యంలో గణిత



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత పట్ల విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆటలు ఆడుకున్నట్లుగానే అందులోలెక్కలు కూడా ఇమిడి ఉంటాయని తెలియజేసేందుకు రంగవల్లుల పోటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపద్యాయులు బలాష్టి రమేష్, భూక్య బాలాజీ, యుగందర్, శ్రీనివాస్, అరుణ, షమీం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పంటల దిగుబడి కోసం భూసార పరీక్షలు తప్పనిసరి

చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త

పంటల దిగుబడి కోసం భూసార పరీక్షలు తప్పనిసరి చేసుకోవాలని ఇఇఐ డైరెక్టర్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష, డాక్టర్ ప్రసాద్ రావు, జిల్లా శాఖ అధికారి విజయ భాస్కర్‌లు అన్నారు. మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో శుక్రవారం నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో ఎక్స్‌టెన్షన్, ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ అధికారులు పాల్గొని డిజిటల్ సేవల ద్వారా రైతుల లాభాదాయకతను పెంపొందించే ప్రజాఎక్టులో భాగంగా రైతులకు అవగాహన, శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మొబైల్ అగ్రి సపోర్ట్, సర్వీస్ సేవలను అందించే వ్యాన్‌ను






రైతులకు ప్రదర్శించారు. అలాగే మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షల ఆవశ్యకత, వాతావరణ సంబంధిత సమాచార విస్తరణ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో చర్చించే సదుపాయం, వ్యవసాయంలో డ్రోన్ పద్ధతి వినియోగంపై అవగాహన, మార్కెటింగ్ సమాచార విస్తరణపై శిక్షణ ఇవ్వడం జరిగింది. సమావేశంలో డాక్టర్ దిలీప్ కుమార్, డాట్ సెంటర్ శాస్త్రవేత్త, నాబార్డ్ అధికారి రవికుమార్, ఎల్‌డీ ఎం.తిరుపతి, సంజీవరావు, హార్టికల్చర్ అధికారిణి పి.రాణి, సర్పంచ్ వాటి రాణి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ రమణ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## సైన్స్‌కు సమాజానికి అవినాభావ సంబంధం

### -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :

సైన్స్ సమాజం ఒకదానితో ఒకటి అవినాభావ సంబంధం కలిగి ఉంటాయని ఈ రెండింటిని వేరు చేయడం అసంభవమని కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. శుక్రవారం శ్రీనివాస రామానుజ జన్మదినాన్ని



పురస్కరించుకుని అంతర్జాతీయ లెక్కల దినోత్సవ కార్యక్రమాన్ని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లెక్కల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య రమేష్ మాట్లా డుతూ డాక్టర్ బాలగోపాల్ మ్యాథ మెటిక్స్ ఆచార్యులే అయిన ప్పటికీ సామాజిక శాస్త్రాలను సమాజాన్ని విస్తృతంగా అధ్యయం చేశారని అన్నారు. శ్రీనివాస రామానుజ గొప్ప మ్యాథమె టిషియన్ ఆయన తన తక్కువ జీవితంలో ఎన్నో విజయాలను సాధిం చాడని అన్నారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐల య్య, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, మ్యాథ మెటిక్స్ విభాగం ఇన్‌చార్జి అధిపతి డా.అంజ న్‌రావు మాట్లాడారు. కార్యక్ర మంలో అధ్యా పకులు డా.సౌజన్య, డా.నాగయ్య, డా.రవీందరన, శ్రీలక్ష్మీ, మంజుల పాల్గొన్నారు.

## నేషనల్ ఇంటర్ డిస్టిక్ మీట్

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా డిస్టిక్ అథ్లెటిక్స్ అసోషియేషన్ అధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 27న ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయని అసోషియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు.ఇందులో అండర్ 14 అండ్ 16 సంవత్సరాల బాలబాలికలను జిల్లా స్థాయి ఎంపికలు జరుగుతాయని తెలిపారు.ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఫిబ్రవరి 2024లో గుజరాత్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో మన జిల్లాతరుపున పాల్గొంటారని అన్నారు.27న ఎన్టీఆర్ స్టేడియంకు వచ్చే క్రీడాకారులు తప్పనిసరిగావయస్సు దృవీకరణ పత్రంను తమ వెంట తీసుకుని రావాలని కోరారు.

## స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,డిసెంబర్22,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కోర్టులో స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరకాస్తు కోరుతున్నట్లు జిల్లా ప్రిన్సిపల్ , సెషన్స్ జడ్జి చంద్రశేఖరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నేరుగా మహబూబాబాద్ జిల్లా కోర్టు కార్యాలయానికి 17/1/2024 సాయంత్రం 5గంటల లోపు చేరే విధంగా ధరఖాస్తులను పంపించాలన్నారు.ఆ తర్వాత వచ్చిన ధరకాస్తులు తిరస్కరించబడుతాయన్నారు. ఈ పోస్టుకు లా, డిగ్రీ లీగల్, మెజిస్టీరియల్ అనుభవం కలిగి ఉండాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సంప్రదించాలన్నారు.

## పార్టీని గ్రామాల్లో బలోపేతం చేయాలి

### -కార్యకర్తలను కంటికిరెప్పాలా కాపాడుకుంటా

### -పార్టీ వర్గీయులకు ఎమ్మెల్యే పిలుపు

పరకాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త




పరకాల నియోజకవర్గ పారుదలని గ్రామాల్లో పార్టీ బలహీనంగా ఉంటే పార్టీ వర్గీయులు బలోపేతానికి కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పరకాల దామెర మండలాల అధ్యక్షులతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో బూతుల వారిగా సమీక్షించారు.పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పట్టుదలతో పనిచే యడం వల్లే తాను ఎమ్మెల్యేగా గెలుపొందానని తన గెలుపు కార్యకర్తలకు అంకితం అని అన్నారు.ఈ సమవేశంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, జిల్లా నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరకాల దామెర పరకాల పట్టణ,ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై మంత్రులకి వినతి

వెంకటాపురం(నూగూరు),డిశంబర్22,ప్రభాతవార్త:





మండలంలో నెలకొన్న పలు సమస్యల పరిష్క రానికై చోరవ చూపాలని మంత్రులు సీతక్క, పొంగు లేటి శ్రీనివా సరెడ్డినలను శుక్రవారం నాడు జిల్లా కాంగ్రెస్ ఉపా ధ్యక్షుడు మన్యం సునీల్‌బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడెం సాంబశివరావు(శివ) కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ వినతిపత్రంలో ఎదిరలో ఉన్న సమ్మక్క సారలమ్మ,వగిడద్దరాజు దేవాలయాలను మేడారంకి ఉపఆలయాలు గుర్తించాలని,రైతులు పొలాల్లోకి వెళ్ళె దారులని ఎన్ఆర్‌జిఎస్‌లో అభివృద్ధి చేయాలని అలాగే ధరణి ద్వారా ఏజెన్సీలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకి పరిష్కరం చూపాలని కోరారు దీనికి సానుకూలంగా స్పందించిన ఇరువురు మంత్రులు త్వరలోనే వీటిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అని క్షేత్రస్థాయిలో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తాం అన్నారు.

# ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ దేశాయిపేట్ రోడ్డులోని కృష్ణవేణి ప్రతిభ పాఠశాలలో శుక్రవారం భారతీయ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత శాస్త్ర దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో ప్రత్యేకంగా విద్యార్థులకు గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ వర్కింగ్ మోడల్స్‌ను తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్ రామ్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఉపాధ్యా యులు వర్కింగ్ మోడల్స్‌ను ప్రద



ర్శించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి ప్రతిభ పాఠశాలల మేనేజింగ్ డైరెక్టర్ వట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు గణిత శాస్త్రం అంటే భయం వదలాలని, గణితాన్ని సులువుగా లాజిక్‌తో ఆలోచించి భవిష్యత్‌లో మంచి ఇంజనీర్‌లుగా బడా వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్‌రామ్, ఎ.ఓ. సురేందర్, ఇంఛార్జి కమలాకర్, పిఇటి సందీప్, కృష్ణమోహన్, అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మొదటి పేజి తరువాయి :



శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్స వం-2023 సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్స వం సందర్భంగా వినియోగదారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకు వివరాలు, ఓటీపీ వివరాలు ఎవరికి చెప్పవద్దని, ఆన్‌లైన్‌షాపింగ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు ప్రకటనలకు ఆకర్షితులై మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈ-కామర్స్, డిజిటల్ వర్తక శంఖంలో వినియోగదారుల




రక్షణ(ఎలక్ట్రానిక్ కామర్స్) అనే ఎలక్ట్రానిక్ నెట్వర్క్ ప్రధానంగా జరిగే ఇంటర్నెట్ ద్వారా వస్తువుల కొనుగోలు, సేవ, అమ్మకాలు నిధుల డేటా ప్రసారం చేయడం జరుగుతుందని, వీటిపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జనగామ పట్టణంలో తాగునీరు సరఫరా, వాటర్‌ప్లాంట్ తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌టీసీ బస్సుల్లో విద్యార్థులకోసం అవసరమైతే ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయాలని వినియోగదారులకు అందించే సేవలలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వినియోగదారులు ఏదైనా వస్తువు కొనుగోలు చేసి మోసపోయినట్లు గ్రహించిన యెడల తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వినియోగదారుల సహాయ కేంద్రం వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 00333/1967 నంబర్లకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాల ప్రజలు, విద్యార్థిని విద్యార్థులనుద్దేశించి వినియోగదారుల చట్టాలపై అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సాదిక్ అలీ ఫౌండేషన్, సాదిక్ అలీ తదితర జిల్లా అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఏవో వినోద్‌కుమార్, సీపీఓ ఇస్మాయిల్, డీఎంసివిల్ సప్లయ్ ప్రసాద్, లీగల్ మెట్రాలజీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఏడీ హ్యాండ్లూమ్స్ చౌడేశ్వరి, వెల్ఫేర్ అధికారులు జయంతి, డీఎం మార్కెటింగ్ నరేందర్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారిణి కేఆర్.లత, డీటీలు జి.దేవా, ఈ.శ్రీనివాస్, మెప్మా మహిళా సంఘాల ప్రతినిధులు, వినియోగదారుల సహకార ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్ధతు ధర పొందాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని దూత్‌పల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు తేమశాతం తగ్గిన అనంతరం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ప్రయివేటు వ్యాపారస్థుల మాయమాటలు నమ్మిమెసాపోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు మద్ధతు ధర కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓ మొగిలి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షు రాలు గుమ్మడి శ్రీదేవి, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయ కులు శ్రీనివాస్, సారం గపాణి, కృష్ణ, ఆనందం, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆచార్య కృష్ణవేణికి సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :

ఫార్మసీ కళాశాలలో కొత్తగా బోర్డ ఆఫ్ స్టడీ చైర్‌పర్స న్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన జానపద రెడ్డి కృష్ణవేణికి ఆచార్య బృందం, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రొ.కృష్ణవేణి గురించి విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ గతంలో ప్రొ.కృష్ణవేణి హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా ఆరు సంవత్స రాలు పనిచేశారని, ప్రస్తుతం హెల్త్‌సెంటర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొ.ప్రసాద్, ప్రొ.నరసింహారెడ్డి, ప్రొ.సమ్మయ్య, డాక్టర్ నాగరాజు, డాక్టర్‌స్వరూప, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ భాగ్య,డాక్టర్ సుజాత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## అంతర్జాతీయ పరుగులో రాణించడం గొప్ప విషయం

పర్వతగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మధ్యతరగతి కుటుంబానికి చెందిన జీవంచి దీప్తి ఆర్‌డీఎఫ్‌లో విద్యన భ్యానించి కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి జాతీయ అంతర్జాతీయ పరు గులలో రాణించడం గొప్ప విషయమని కలెక్టర్ ప్రవీణ్యప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాల్గవ పార అసియన్ గేమ్స్‌లో పథకాల వర్షం కురిపించి ప్రధాని నరేంద్రమోడి చేత స్వయంగా ప్రశంసించబడ్డ తెలంగాణ తేజ మన కల్లెడ బిడ్డ దీప్తి అడవిలో ప్రమాదంలో ఉన్న జింక పిల్ల తన ప్రాణాన్ని కాపాడుకోవడం లక్ష్యంగా పరుగుపెట్టినట్లు దీప్తి తనను తాను నిరూపించుకోవడం కోసం తను ఏంటో ప్రపంచానికి తెలుపాలని ఒకే లక్ష్యం కోసం పరుగులు పెడుతుందని, ఆ లక్ష్యానికి సలాం తల్లి 400 మీటర్లు 56.69 సెకన్లలో చిరుతవలె పరుగులు చేసింది ఒక గ్రామం నుంచి పరుగులు ప్రారంభించి అందివచ్చిన ప్రతి అవకాశాన్ని నిచ్చెన మెట్లుగా మార్చుకొని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం సాదరణ విషయం కాదు దీప్తి కేవలం కల్లెడ గ్రామానికి ఆర్‌డీఎఫ్ పాఠశాలకు కాదు వరంగల్‌కు కాదు దేశ యువతకు ఎంతో ముఖ్యంగా ఆడపిల్లలకు స్ఫూర్తి దాయకమన్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన జిడబ్ల్యుఎంసి కమిషనర్, అదనపు కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్






రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా ఇటీవల కొండా సురేఖ పదవీ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం మంత్రి వర్యులను హైదరా బాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడేలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్

ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :



సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ శుక్రవారం హైదరా బాద్‌లో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఎమ్మెల్యేగా ఏడవసారి ఎన్నికైన హరీష్ రావుకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.




## సాన్‌మారియాలో ఘనంగా గణిత దినోత్సవం

### సెమి క్రిస్మస్ వేడుకలు

*జనగామ టౌన్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*



జనగామ పట్టణంలోని సాన్‌మారియా సీనియర్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం, సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈవేడుకలలో భాగంగా పాఠశాల డైరెక్టర్ తుమ్మ మేరి నీరజ-జగన్మోహన్‌రెడ్డి గణితశాస్త్ర ప్రాముఖ్యతను శ్రీనివాస రామానుజన్ విశిష్ట సేవలను, అదేవిధంగా సెమిక్రిస్మస్ యొక్క ప్రత్యేకతను యేసుక్రీస్తు జననం గురించి వివరిస్తూ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆంథోని, మేనేజర్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచన్నపేటలో డీపీవో విచారణ

*బచ్చన్నపేట, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

మండలంలోని పోచన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి తీర్మానాలు లేకుండానే నిధులు డ్రా చేస్తున్నారని ఆరోపిస్తూ వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం జనగామ జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి విచారణ చేపట్టారు. గ్రామసర్పంచ్ గట్టు మంజుల, ఉపసర్పంచ్ జుల క్రిష్ణ పలువురు వార్డుసభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఎంపీడీవో రఘురామకృష్ణ హాజరయ్యారు. ఈసందర్భంగా డీపీవో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. సమావేశాలకు వార్డుసభ్యులు పూర్తి స్థాయిలో హాజరవుతున్నారా అని ప్రశ్నించారు. అదేవిధంగా సమావేశంలో పలు అంశాలను చర్చించే దాక సభ్యులు ఉంటున్నారా అన్నారు. ప్రతీ సమావేశంలో వార్డుసభ్యులు వచ్చినట్లుగా హాజరు రిజిష్టర్‌తోపాటు తీర్మానంలో సంతకాలు తీసుకోవాలని సూచించారు. దీనికి పంచాయతీ కార్యదర్శి అంగీకరించారు. ప్రతీ పైసా రికార్డు అయ్యాకనే డ్రా చేస్తున్నామని, ఎలాంటి దుర్వినియోగంకు పాల్పడలేదని సర్పంచ్ మంజుల వెల్లడించారు. సమావేశానికి వార్డుసభ్యులు తప్పక వస్తారని, సంతకాలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు పలువురు పాల్గొన్నారు.

**- వందశాతం పన్నులు వసూలు చేయాలి..: డీపీవో**

ప్రజలు ఎలాంటి సీజనల్ వ్యాధుల బారినపడే ఆస్కారం ఉండదని, అందుకుగాను పంచాయతీ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలని డీపీవో రంగాచారి సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని బచ్చన్నపేటలో పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. ప్రతీ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు సానిటేషన్ పనులు సక్రమంగా సిబ్బంది నిర్వర్తించేలా పర్యవేక్షణ జరుపాలన్నారు. పల్లెప్రగతి పనులపై పర్యవేక్షణ ఉండాలని, పంచాయతీ రికార్డులు పక్కగా నిర్వర్తించాలన్నారు. నిధుల వినియోగం సక్రమంగా చేయాలన్నారు. గ్రామపంచాయతీ గ్రామసభలు నిర్ణీత సమయాల్లో నిర్వహించాలన్నారు. సిబ్బంది వేతనాలు, కరెంటు బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## దేశం శాంతి సౌఖ్యాలతో విరజిల్లాలి

### - క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫాదర్ విజయపాల్‌రెడ్డి

*జనగామ రూరల్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*




దేశం శాంతి సౌఖ్యాలతో విరజిల్లాలని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి కోరారు. క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో క్రిస్మస్ సంబరాలు గురువారం నుంచి ప్రారంభం కాగా, కళాశాల అధ్యాపక, ఆచార్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ ఫాదర్ విజయపాల్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతంను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించడం పలువురిని ఆకట్టుకుంది. ఈసందర్భంగా కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రేమకు ప్రతిరూపం దైవం అని, దేవున్ని స్మరించడం ద్వారా ప్రేమను పంచడం ద్వారా ఒకరినొకరు శాంతిని పెంపొందించుకొని సోదర భావం పెంపొందించుకోవాలని సూచించారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు ప్రేమ, సంతోషం, సేవాదృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ఏసుక్రీస్తు జననం పేద, ధనిక వర్గాలను సమానంగా చేయుటకొరకు అవతరించాడని, మనుషులలో పేరుకపోయిన కోపం, ద్వేషం, పగ అసూయలతో కూడిన పాపులను శాంతిని, నీతినియమాలను బోధించుటకు ఏసుక్రీస్తు జన్మించినట్లు ఆయన జననంను క్రిస్మస్‌గా జరుపుకుంటున్నట్లు క్రిస్మస్ ప్రత్యేకతను వివరించారు. అనంతరం గౌరవ అతిథిగా హాజరైన రెవ.ఇన్నారెడ్డి పారిస్ ప్రీస్ట్ మాట్లాడుతూ ప్రేమను పంచడం క్రిస్మస్ పండగ ముఖ్య ఉద్దేశమని, అందరూ సంతోషంగా జరుపుకునే పండగ అని ఈ సంతోషానికి కారణమైన ఏసుక్రీస్తు జననం ఆదేవుడే సామాన్య మానవుడిగా జన్మ ఎత్తిన శుభసందర్భం అన్నారు. పూర్వ కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి మాట్లాడుతూ దేవుని కుమారుడు సామాన్యమానవుడు కుమారుడిగా అవతరించి సామాన్యులందరూ దేవుని కుమారులుగా మార్చడం కొరకు ఏసుక్రీస్తు సామాన్యమానవుడిగా అవతరించి పేద, ధనిక తేడా లేకుండా చూడడం కొరకు జన్మించారని తెలిపారు. ఈసందర్భంగా క్రిస్మస్ కేక్ కట్‌చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ అనిత, డాక్టర్ యాకోబ్, డాక్టర్ వికాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ఉండాలి

*రఘునాథపల్లి, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

గ్రామాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ఉంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధికస్థానాల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మండెలగూడెం, మేకలగట్టు గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగదీష్‌చందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు పథకాలు అమలు కావాలంటే ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు ఇప్పటి నుంచి ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు. మేకలగట్టు గ్రామంలోని సర్వేనంబర్ 203లోని పేదల భూమి ఆక్రమణకు గురైందని, త్వరలోనే అర్హులకు అందించేందుకు పోరాటం చేస్తామని అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, కార్యదర్శి కావటి భాస్కర్, నాయకులు మేకల నరేందర్, బానోతు భిక్షపతినాయక్, బోనాసి క్రాంతికుమార్, రాజశేఖర్, సీతారాం నాయక్, పి.కనకయ్య, ఇల్లందుల ప్రకాష్, అజయ్య, వెంకటయ్య, గోపాల్‌రెడ్డి, కమలాకర్, చంద్రయ్య పాల్గొన్నారు.



## నిత్యజీవితంలో గణితము ప్రాధాన్యమైనది

*దేవరుప్పుల, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*




నిత్య జీవితంలో గణితము ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ అన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గణితంపట్ల ఆసక్తిని కలిగి ఉండాలని, పట్టుదలతో కృషిచేస్తే సాధించలేనిది ఏదీలేదని, ప్రతీ ఒక్కరు రామానుజన్‌లా ఎదగాలని అన్నారు. అనంతరం గణితశాస్త్ర అధ్యాపకుడు అనంతోజు శశిధర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారి జి.అరుణాకర్, రాధిక, చైతన్య, హరితకుమారి, భాస్కర్, ఉదయ్‌కుమార్, మహేష్, శ్రీనివాస్, సుమ, ఆదర్శ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ఎంపీల సస్పెన్షన్ వేటుపై కాంగ్రెస్‌నాయకుల నిరసన

*జనగామ టౌన్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :*

పీసీసీ అధ్యక్షులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సీపీఐ నాయకులతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. పార్లమెంట్‌లో ఎంపీలను సస్పెన్ వేటు వేయడంతో బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ వైఖరిపట్ల బీజేపీ నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేయాలని పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగరాజు, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, జనగామ మండల నాయకులు లింగాల నర్సిరెడ్డి, మేడ శ్రీనివాస్, మోటె శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, బడికె కృష్ణస్వామి, వెంకట్‌రెడ్డి, గుగ్గిళ్ల నర్సయ్య, గనిపాక మహేందర్, ఆకుల లక్ష్మయ్య, బందారు శ్రీనివాస్, దాసరి క్రాంతి అనిల్, నాగరాజు, కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.



**- పాలకుర్తిలో..:** పాలకుర్తి మండలకేంద్రంలో కేంద్ర ప్రభుత్వం మొండివైఖరి నశించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలను అకారణంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మండలకేంద్రంలోగల రాజీవ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి, జిల్లానాయకులు చిలువేరు కృష్ణమూరినత, జలగం కుమార్, గంగు క్రిష్ణమూరినత, వంగాల మల్లారెడ్డి, గుగ్గిళ్ల ఆదినారాయణ, బైరు భార్గవ్, కమ్మగాని నాగయ్య, గాదెపాక భాస్కర్, లావుడ్య భాస్కర్, బైకాని ఐలేష్, తరాల చంద్రబాబు, బొమ్మగాని మానసభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**- బచ్చన్నపేటలో..:** బచ్చన్నపేట మండలకేంద్రంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కు పూలమాలవేసి వినతిపత్రం అందచేశారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బొమ్మర్ల వేణు వందన, చెరుకూరి శ్రీనివాస్, దిడ్డిగ రమేష్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, దాచేపల్లి రాజయ్య, సందెల రాము, వల్లాల సత్యనారాయణ, ఐలయ్య, సత్తయ్య, రామదాసు, ఏళ్లరెడ్డి, రామకృష్ణ, రాజయ్య, అఖిల, నర్సింహులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా గణితదినోత్సవ వేడుకలు







**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే గణితదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మథ ర్స్ ల్యాండ్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించగా పాఠశాల చైర్మన్ పి.రమేష్, ప్రిన్సిపాల్ పి.నవిత రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన గణిత శాస్త్ర మాడల్స్ ను అద్భుంగా ప్రదర్శించారు. గణిత సమస్యలకు అత్యంత ప్రతిభతో పరిష్కారాలు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ రమేష్ మాట్లాడుతూ మన నిజజీవితంలో గణిత శాస్త్రం చాలా ముఖ్యమైనదని శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రంలో విశేష ప్రతిభన కనబరిచి భారతదేశ గణిత శాస్త్ర కీర్తిని ప్రపంచ శిఖరాలకు ఎగురవేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, బీ.సుధాకర్‌రెడ్డి, చంద్రమౌళి, కే.చంద్రమౌళి, బి.శివకృష్ణ, కే.కిరణ్, స్పందన, ముస్తాక్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**-శ్రీఅభ్యాస్ హైస్కూల్‌లో..**

పట్టణంలోని శ్రీఅభ్యాస్ హైస్కూల్ నందు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గణిత దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్‌రెడ్డి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణానికి చెందిన ప్రముఖ దంత వైద్యనిపుణులు డా.భరత్‌రెడ్డి, విద్యావేత్త ఉమామహేశ్వర్ పిల్లలు పెద్ద ఎత్తున తయారు చేసిన వివిధ రకాల మాడల్స్ ను చూసి వారి వాక్చాతుర్యానికి అబ్బురపడ్డారు. నర్సరీ నుండి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు మాడల్స్ ను తిలకించి వాటి గురించి ఎంతో ఆసక్తితో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

**-గీతాంజలి హైస్కూల్‌లో..**

పట్టణంలోని స్థానిక గీతాంజలి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాసరామానుజన్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ రకాల గణితశాస్త్ర సూత్రాలు, పరిశోధనలు చేసి అది ఉపయోగించే విధానాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శ్రీనివాసరామానుజన్ మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌ను, మ్యాథమెటిక్స్ క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావుపాల్గొని మాట్లాడుతూ పిల్లలందరికి రామానుజన్ గణిత శాస్త్రానికి సేవలను వివరించి గణిత శాస్త్రం సులువుగా నేర్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ బాలాజీ సాయివిశ్వనాథన్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పవన్, కృష్ణ, బిక్షపతి, లతా, జ్యోతి, మానస ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురుకులంలో నెలకొన్న సమస్యలపై పెండింగ్ బిల్స్ విడుదల చేయాలి



**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మహాత్మ జ్యోతిరావు పూలే ఖానాపూర్ బాలికల గురుకుల కళాశాలలో మహిళా ప్రిన్సిపాల్ నియమించడంతో పాటు గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు మరియు పెండింగ్ బిల్స్ విడుదల చేయాలని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్‌సిఓ మనోహర్ రెడ్డి ద్వారా మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల కార్యదర్శి మల్లయ్య భట్టుకి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలో సొంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనంలో ఉంటూ అరకొర వసతుల మధ్య కాలం వెలదీసే పరిస్థితి అన్నారు.గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలతో పాటు గురుకుల పాఠశాలకు పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు రాకపోవడం వలన విద్యార్థులు నాణ్యమైన భోజనం అందించలేని పరిస్థితుల్లో ఉన్నారు. నూతనంగా కళాశాల అప్గ్రేడ్ అయిన కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా బాలికల గురుకుల పాఠశాలలో మహిళా ప్రిన్సిపాల్‌ను నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్, మనోహర్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన ఇండియా కూటమి ఎంపీలను 143 మందిని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ నుండి బహిష్కరించడాన్ని నిరసిస్తూ శుక్రవారం పట్టములోని అమరవీరుల స్థూపం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని బిజెపి ప్రభుత్వం ఖూనీ చేస్తుందని ప్రతిపక్షాల



గొంతును అనిచివేస్తుందని అన్నారు.మన దేశ ప్రజలు పవిత్ర దేవాలయంగా భావించే పార్లమెంట్‌లోకి అగంతకుడు వచ్చి నిరసన తెలుపడం భద్రతా వైఫల్యానికి నిదర్శనం అన్నారు.భద్రత వైఫల్యాన్ని పార్లమెంట్‌లో చర్చించడానికి ఇండియా కూటమి ప్రయత్నిస్తే బిజెపి ప్రభుత్వ పార్లమెంట్‌లో మునుపెన్నడూ లేని విధంగా 143 మంది ఎంపీలను బహిష్కరించడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కప్పిపుచ్చుకోవడానికి నిరంకుశ విధానాలను అనుసరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిలువేరు రజినిభారతి రమేష్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, వేముల సాంబయ్య గౌడ్, జూలపెల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

# భూఅక్రమణపై న్యాయ విచారణ చేపట్టాలి

**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో గల సర్వే నెంబర్ 121వ ప్రభుత్వ భూమిని కొద్ది మంది గుర్తు తెలియని వ్యక్తులు టిప్పర్లతో మొరం పోసి ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారని ఈ భూ అక్రమణను ఆపి అక్రమదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నర్సంపేట ఎంఆర్వో కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్‌కు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ గద్ద వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లు దళితరత్న కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్, దళితరత్న గుంటి వీరప్రకాష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన భూమిని గురువారం రాత్రి అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నించిన వ్యక్తులపై చట్టప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించుకోవడానికి



ప్రయత్నం చేసిన ఊరుకునేది లేదని దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడుతామని తెలియజేశారు. ఇట్టి విషయాన్ని జిల్లా రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఏసీ కో కన్వీనర్లు తడుగుల విజయ్, ఇమ్మడి లల్లి పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అయ్యప్ప దేవాలయంలో 37వ మహా అన్నదాన కార్యక్రమం



**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు శుక్రవారం శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 37వ మహాఅన్నదానంలో దాతలుగా చిలువేరు వెంకటరాజ్యం సత్యమ్మ దంపతుల కుమారుడు స్వప్న జగన్మోహన్ జన్మదినం బత్తుల బాలరాజు మంజుల హైదరాబాద్ వాస్తవ్యులు కొండి రమా సుదర్శన్‌ల తమ్ముడు మరదలు కీర్తిశేషులు తయాకర్ శోభల కూతురు అఖిల కాంట్రాక్ట్ ఉద్యోగ ప్రాప్తి నిమిత్తం,దుద్దుల అనిల్ కుమార్ కృష్ణవేణి, మోతే సుదర్శన్ రెడ్డి సునీత దంపతుల కుమారుడు ప్రణయ్ రెడ్డి శృతి, గుడిమల్ల ఎల్లన్న సనీత, దానగిరి రాజేందర్ రాదాబాయి ఉదయగిరి మహేష్ రిషి, గుర్రాల సాంబరెడ్డి రాజేశ్వరి కటారియా రాములు శారదలు చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చాంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వర్యయ్య గుప్తా, చింతల కమాలకర్ రెడ్డి, శ్రీరాముల కార్తీక్, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు, గురుస్వాములు గుమ స్తాలు, వంటశాల బృందం రాము, శ్రీధర్, రాజు, లక్ష్మి దాతల బంధుమిత్రుల కుటుంబ సభ్యులు పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## గణితం పట్ల ఆసక్తిని పెంచుకోవాలి



**చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే గణితం పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సిద్దార్థ గురుకులం ప్రిన్సి పాల్ కర్ణాకర్‌రెడ్డి అన్నారు. గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను స్థానిక సిద్దార్థలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ గణిత శాస్త్రం పట్ల విద్యార్థులు బయాన్ని పోగోట్టుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి నిత జీవితంలో గణితశాస్త్రం ముడిపడి ఉంటుందన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలంటే గణిత శాస్త్రం ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, వల్ల వేణు, కొండపర్తి కృష్ణమోహన్, కందిక నవీన్, శివ, శ్రీనివాస్, జ్యోతి, సృజన, స్వప్న, పద్మ, రోజ, మౌనిక, రజిత, శైలజ, సునిత తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణి కార్మికుల పక్షాన పోటీ చేస్తాం

భూపాలపల్లి, డిసెంబర్22, (ప్రభాతవార్త)
సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల పక్షాన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పోటీ చేస్తుందని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య కార్మికులను కోరారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘంగా కొనసాగిన సమయంలో సుమారు 60 డిమాండ్లను సాధించటం జరిగిందని, కొన్ని సమస్యలు మాత్రమే ఉన్నాయని వాటి పరిష్కారం జరగాలంటే ఈనెల 27న జరిగే ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జాతీయ సంఘాలు



పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కల్పించి సింగరేణిలో 15 వేల మంది డిపెండెంట్‌లకు ఉద్యోగాలను కల్పించటం జరిగిందని, తెలంగాణ ఇంక్రిమెంట్, లాభాల వాటా 16 నుండి 32 శాతంకు పెంపు, దీపావళీ బోనస్ పెంపు వంటి హక్కులను సాధించామన్నారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కార్మికులకు డబుల్ బెడ్ రూంలను 1000 నిర్మాణం చేయించి అందజేశామని, వివిధ కేటగిరిలలో యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్‌లు అందించామన్నారు. మరోసారి గెలిపిస్తే మారు పేర్ల మార్పు, ఆదాయపు పన్ను నుండి మినహాయింపు వంటి మిగిలిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని, ఈనెల 27న జరిగే ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు దేవరకొండ మధు, కూచన నరేష్‌నేత, శశికాంత్‌గౌడ్, సురేష్‌చారి, ముద్దసాని కిరణ్, అనిల్, రాజేందర్, లక్ష్మణ్, నడికొండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవో కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎన్‌జీవో కౌన్సిల్ సమావేశం ఈనెల 23న నిరహిస్తున్నందున విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బూరుగు రవికుమార్ అన్నారు. శుక్రవారం విలేకరులతో రవికుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించటం జరుగుతుందని వెల్లడించారు. ఈనెల 23న జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంకు జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, టిఎన్‌జీవో కేంద్ర సంఘం కార్యదర్శి మరం జగదీశ్వర్, సహ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్, కోశాధికారి రామినేని శ్రీనివాసరావుతో పాటు వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కేంద్ర సంఘం ప్రతినిధులు హాజరు అవుతున్నందున విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు సన్మానం, టిఎన్‌జీవో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం, క్రిష్టమస్ వేడుకలు, స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి మార్పు ఏంటో చూపిస్తాం

భూపాలపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త



సిఐటియు సంఘంకు ఒక్క అవకాశం కల్పించాలని, మార్పు ఏంటో చూపిస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5వ గని వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య మాట్లాడారు. గత 30 ఏళ్లుగా కార్మికుల సమస్యల పరిష్కారంలో సీఐటియు ముందంజలో ఉందని, కార్మికుల హక్కులను సాధించామని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను పక్కన పెట్టి తమ స్వలాభం కోసం పనిచేస్తూ ఎన్నికల సమయంలో కార్మికుల వద్దకు వచ్చే వారిని నమ్మరాదని సూచించారు. ఈనెల 27న జరిగే సింగరేణి ఎన్నికల్లో ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. కార్మికుల వేతన ఒప్పందంతో పాటు అలవెన్స్‌లు ఇతర సదుపాయాలను కల్పించటం కోసం ఎటువంటి స్వార్ధ ప్రయోజనాలు లేకుండా పోరాటాలు చేసి సాధించటం జరిగిందని అన్నారు. సింగరేణిలో మార్పు రావాలి, సీఐటియుని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రవి, ప్రసాద్, రమేష్, శ్రీధర్, రవికుమార్, శ్రావణ్, రాజేందర్, మల్లన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీనాయకులు

దేవరుప్పుల, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :
దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు అటికం కిరణ్‌గౌడ్ ప్రమాదవశాత్తు రెండుకాళ్లు విరిగి చికిత్స నిమిత్తం ఇంటివద్ద ఉండి నడవలేని స్థితిలో ఉండగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కిరణ్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్‌నాయక్, సీనియర్ నాయకులు ఆకుల సోమనర్సయ్య, దామెర అనిల్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్ద మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, నల్ల యాదగిరి, శివారెడ్డి మంగ సారయ్య పాల్గొన్నారు.

## అవకాశం కల్పిస్తే హక్కులను కాపాడుతాం

భూపాలపల్లి, డిసెంబర్22, (ప్రభాతవార్త)
సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించి అవకాశం కల్పిస్తే హక్కులను కాపాడుతామని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ప్రకటించారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో అప్పాని శ్రీనివాస్ మాట్లాడారు. మిగులు బడ్జెట్‌లో గల సింగరేణి సంస్థను బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అప్పుల సింగరేణిగా మార్చారని అన్నారు. నూతన గనులను చేపట్టక పోవటంతో పాటు సింగరేణి ఆర్జిస్తున్న సొమ్మును ఇతర ప్రాంతాలకు బదిలీ చేయటం, ప్రభుత్వరంగ సంస్థలైన జెన్‌కో, ట్రాన్స్‌కో వంటి సంస్థలు కోట్లాది రూపాయలు బకాయి పడినప్పటికి వసూలు చేయటంలో పాలక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 2014లో సింగరేణి మిగులు నిధులు 3500 కోట్లు ఉండగా నేడు సింగరేణి బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు 10800 కోట్లు, సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు 26700 కోట్లు ఉందని, తెలంగాణ సాధించుకొని కేసిఆర్ సింగరేణిని నిండా ముంచారని ఆరోపించారు. 2014 నుండి 2023 వరకు ప్రగతి భవన్‌కు పిలిచి సింగరేణి కార్మికులకు ఉద్యోగ అవకాశాలు పెంచే నూతన గనులను చేపడతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. సింగరేణిలో నడుస్తున్న అండర్‌గ్రౌండ్ గనులను కేసిఆర్ ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తుంటే నోరు మెదపని టీబీజీకేఎస్, ఏఐటియుసిలు ఇప్పుడు ఏ విధంగా కార్మికుల ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.



సింగరేణిలో బిఎంఎస్ అధికారంలోకి రాగానే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి చేసే ప్రవేట్ విధానంను పూర్తిగా రద్దు చేస్తుందని, కార్మికుల ఉద్యోగ భద్రతను కల్పిస్తామని, ఈ ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సుజేందర్, రేనుకుంట్ల మల్లేష్, బత్తుల స్వామి, పొండ్రాల మల్లేష్, పునీత్, తాండ్ర మొగిలి, భాస్కర్, రాసకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అటుకుల రాజిరెడ్డి, శ్రీనివాస్, కొత్తూరి మల్లేష్, పని రమేష్, సమ్మయ్య, అల్లం శ్రీనివాస్, కెక్కెర్ల కార్తీక్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంఎల్ఏ

భూపాలపల్లి, డిసెంబర్22, (ప్రభాతవార్త)
భూపాలపల్లిరూరల్ మండలంలోని కొంపల్లి, నేరేడుపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ రైతు కూడా మద్దతు ధర లేకుండా అమ్ముకోవాల్సిన అవసరం లేదని, దళారులను ఆశ్రయించరాదని సూచించారు. రైతు భరోసా కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా పనిచేస్తాయని అన్నారు.



# కార్మికులకు అండ, ఏఐటియుసి జెండా

భూపాలపల్లి, డిసెంబర్22, (ప్రభాతవార్త)
సింగరేణి కార్మికులకు ఏఐటియుసి అండగా ఉంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని వద్ద జరిగిన గేట్ మీటింగ్‌లో రమేష్ మాట్లాడారు. నిరంతరం కార్మికుల పక్షాన పోరాడే ఎర్రజండా సంఘం ఏఐటియుసి మాత్రమే అని, ఇప్పటి వరకు కార్మికుల హక్కులను సాధించిన చరిత్ర ఏఐటియుసికి ఉందని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం హోదాలో టీబీజీకేఎస్ ఎటువంటి స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించనందున కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. సింగరేణిలో నూతన గనులు



రానందున సింగరేణిలో యువ కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందని, ఇందుకోసం నూతన గనులు రావాలంటే ఏఐటియుసి గెలిపించాలని కోరారు. సింగరేణికి పూర్వవైభవం రావాలంటే ఏఐటియుసిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. టీబీజీకేఎస్, ఐఎన్‌టియుసి, బిఎంఎస్ నాయకులు ఏఐటియుసి నాయకులపై అసత్యప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపును జీర్ణించుకోలేక అసత్య ప్రచారం చేస్తున్నారని, ఎన్ని రకాల ఆరోపణలు చేసినా నిరంతరం కార్మికుల పక్షాన పనిచేస్తున్న ఏఐటియుసిని కార్మికులు గెలిపించుటకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సింగరేణిలో ఎన్నికలను నిలుపుదల చేసేందుకు సర్కార్ సంఘాలు చేసిన కుట్రలు తిప్పికొట్టేలా హైకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. కామ్రేడ్ కొమురయ్య స్ఫూర్తితో చేపట్టిన అనేక పోరాట, ఆందోళన కార్యక్రమాల వలన కార్మికుల హక్కులను అనేకం సాధించటం జరిగిందని అన్నారు. నాయకులు మాతంగి రాంచందర్, ఎం విజేందర్, రవికుమార్, తాళ్ల పోషం, రాజ్‌మహ్మద్, కాపు కొమురయ్య, దేవా, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రప్రభుత్వం

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్22,ప్రభాతవార్త



పార్లమెంట్‌లో బిజెపి కేంద్రప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని వామపక్ష పార్టీలు సిపియం, సిపిఐ, సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథా, సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు విమర్శించారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటులో ఆగంతకులు చేసిన దాడికి కేంద్ర మోదీ సర్కార్ పూర్తి బాధ్యత వహించాలని చెప్పిన సభ్యులను సస్పెండ్ చేసి దేశ రాజ్యాంగం, రాజ్యాంగ హక్కులను, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారన్నారు. మతతత్వ ఆర్ఎస్ఎస్ విధానాలను కేంద్రప్రభుత్వం అవలంబిస్తూ దేశంలోని బడుగుబలహీన వర్గాల ప్రజలను అణగదొక్కడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. ప్రశ్నించిన పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ విరుద్ధంగా బిజెపి పాలన సాగిస్తుందని, పార్లమెంట్‌లో భద్రత లోపం వల్ల జరిగిన దాడి మోడీ సర్కార్ యొక్క అసమర్థతకు నిదర్శనం అని మండిపడ్డారు. దీనికి పూర్తిగా కేంద్రప్రభుత్వమే బాధ్యత వహించాలని చెప్పిన 149మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు సాదుల శ్రీనివాస్, విజయ్‌సారధి, ఆకుల రాజు, అజయ్ సారధి, బానోత్ సీతారాం, పెరుగు కుమార్, గుజ్జు దేవేందర్, సూర్యం, హలావత్ లింగన్న, గౌని ఐలయ్య, కొత్తపల్లి రవి, లక్ష్మయ్య, రాజన్న, శ్రావణ్, యాకయ్య, చైతన్య, హేమనాయక్ తదితరులు పాల్గొన్నారు.

----

# బిఆర్ఎస్ అక్రమాలపై సీబిఐతో విచారణ చేయించాలి

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్22,ప్రభాతవార్త



గత పది సంవత్సరాలుగా పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్ సర్కార్‌పై సిబిఐతో విచారణ చేయించాలని జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ జిల్లా నాయకులు శంతన్‌రామరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సంబంధిత లేఖను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి పోస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై నిర్మితమైన తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా హక్కులను కాలరాస్తూ అభివృద్ధి పేరుతో ఆర్థిక విధ్వంసం చేశారన్నారు. న్యాయమైన పాలన అందించాల్సిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరి తలమీద సుమారు 2లక్షల అప్పుల కుంపటిని పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊరికి ఒక్కరిద్దరికి సంక్షేమ పథకాలు ఇచ్చి రాష్ట్రాన్ని బాగు చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం వారికే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ చేసిన అప్పులపై సిపిఐతో విచారణ చేయించి ప్రజలకు వాస్తవాలు తెలియచేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఏది ఏమైనా పదేండ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన ప్రజలు వారి చేసిన అవినీతిపై విచారణ చేపట్టాలని కోరుకుంటున్నారని అన్నారు.

## ఘనంగా కాకా జయంతి వేడుకలు

మహబూబాబాద్,డిసెంబర్22,ప్రభాతవార్త



జిల్లాకేంద్రంలోని ఏఐసిసి ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్, రాష్ట్ర ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఎస్సిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ కాకా అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించి మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఒక పక్క కుటుంబ బాధ్యతలు మోస్తూనే మరోపక్క నిజాం వ్యతిరేక పోరాటాలను ముందుండి నడిపించాడన్నారు. తెలంగాణ అంశం వచ్చిన ప్రతి సందర్భంలో తెలంగాణ పక్షాన నిలబడి కొట్లాడి తెలంగాణ వచ్చేంతవరకు నేను జీవిస్తానని తెలంగాణను కళ్లారా చూసిన వ్యక్తి వెంకటస్వామి అన్నారు. హైద్రాబాద్‌లో అడ్డా కూలీల పక్షాన, సింగరేణికార్మికుల పక్షాన కార్మిక నేతగా అనేక ఉద్యమాలు నిర్వహించాడన్నారు. అదేవిధంగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఏడు పర్యాయాలు ఎంపిగా పనిచేసి దేశంలోనే పెరెన్నిక దగ్గ రాజకీయ నాయకులలో ఒకరిగా, ఇందిరాగాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితునిగా దాదాపు ఒక దశలో రాష్ట్రపతి వరకు ఎదిగిన వ్యక్తి కాకా వెంకటస్వామి అని కొనియాడారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పౌరసరఫరాల కార్మికశాఖ మంత్రిత్వాన్ని నిర్వహించి ప్రైవేట్ సంస్థలోని కార్మికులకు కూడా పెన్షన్ విధానాన్ని ప్రపంచంలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన మహనీయుడు వెంకటస్వామి అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, టిపిసిసి ఎస్సిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తిప్పర్తి శ్రీధర్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు చెన్న సీతారాములు, జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు బోడ రవినాయక్, పట్టణ ఎస్సిసెల్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఆరెంద్ర వెంకటేశ్వర చారి, వార్డు కౌన్సిలర్ విజయ, యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు నరేష్ పాల్గొన్నారు.

## నేటి ఓటమి రేపటి గెలుపునకు బాటలు



మహబూబాబాద్,డిసెంబర్22,ప్రభాతవార్త

నేటి ఓటమి పాటాలు రేపటి గెలుపుకు బాటలు అని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ప్రభుత్వ హామీల అమలుపై నిరంతరం పోరాటాలు చేస్తూ నియోజకవర్గంలోనే ఉంటూ ప్రతి కార్యకర్తకు అందుబాటులోఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, గోగుల రాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయా వ్యాధి నివారణపై అవగాహన సదస్సు



సీరోలు, డిసెంబర్22,ప్రభాతవార్త

మండలంలోని మన్నెగూడెం హెల్త్‌సెంటర్‌లో శుక్రవారం క్షయవ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ సూపర్‌వైజర్ కె.వెంకన్న, విజయకుమారిలు మాట్లాడుతూ క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు పొడిదగ్గు, ఆయాసం, నిరసం, రాత్రి జ్వరం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని 7గురి క్షయవ్యాధి శాంపిల్స్ సేకరించడం జరిగిందన్నారు. ఈ వ్యాధి అంటువ్యాధి కాబట్టి క్షయ వచ్చిన వారు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. తుమ్మినప్పుడు, ఊమి వేసేటప్పుడు, మూత్ర విసర్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎ వెంకట్‌రావు, ఎం.ఎల్‌హెచ్‌పి రచనా, ఎఎన్ఎం నవీన, ఆశావర్కర్ సత్యవతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో



బయ్యారం డిసెంబరు22 ప్రభాతవార్త

పార్లమెంటులో కూటమి యంపిలను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోనిజాతీయరహదారిపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం దర్నా రస్తారోకో చేశారు. కేంద్రంలో బిజెపి మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. ఈరస్తారోవల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది ఈ కార్య క్రమంలో మండల నాయకులు ప్రజాప్రతినిదులు బారిగా పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల అక్రమాలపై విచారణ చేపట్టాలి



మరిపెడ,డిసెంబర్22,ప్రభాతవార్త

మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పనులలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండా, వానలను లెక్కచేయకుండా కాయకష్టం చేసే నిరుపేదల పొట్టలు కొట్టి వారి సొమ్మును కాజేసిన ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామి పనుల సర్వేను తూతూ మంత్రంగా నిర్వహించడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. వ్యవసాయ కూలీలకు న్యాయం జరిగే వరకు వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో భాస్కర్, ఎల్.ఎస్ నాయక్, వెంకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

మరిపెడ,డిసెంబర్22,ప్రభాతవార్త



మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురం పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అబ్బూరి సునీల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గణితం ద్వారా తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు గణితంకు సంబందించిన కనీస పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని కోరారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మేరీ షీలా, ప్రసాద్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, రంగోలి, క్విజ్, చిత్రలేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మురళీ కృష్ణ, భూమా వెంకటేశ్వర్లు, జేవియర్, శ్రీశైలం, ఇందిరా, కేదారి, అను రాధ, శంకర్, ప్రేమ్‌సాగర్, హరి, మధుకర్, రాజకుమారి, వెంకన్న, సురే ష్, సఫియాబేగం, ఉమాదేవి, హరినాథ్‌బాబు,భద్ర,వెన్నెల పాల్గొన్నారు.

# కళాశాలలో శ్రీనివాస రాజమానుజన్ జయంతి

నెల్లికుదురు, డిసెంబర్ 22, ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జీ పెద్దూరి వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ నిర్వాహణ అధికారి మర్సకట్ల అనీల్ శుక్రవారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురష్కరించుకుని రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బ్రిటిష్ పరిపాలన కాలంలో భారతదేశానికి చెందిన గణితశాస్త్ర వేత్తగా, 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణితశాస్త్రవేత్త అని కొనియాడారు. విద్యార్థులు దైనందున సమస్యలను అధిగమించి, సాంకేతిక రంగాల్లో వినూత్న మార్పులు తేవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు గణితశాస్త్రంలో రాణించి జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగేశ్వర్‌రావు, డాక్టర్ సుధాకర్, కూన సతీష్, స్పందన అధ్యాపకేతర బృందం గౌరీ శంకర్, లక్ష్మన్, సైదా, మంగమ్మ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు** : అభ్యాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో గణిత దినోత్సవ వేడుకల వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా రామానుజన్ పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ కె.నరేష్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ఏ పని చేయాలన్నా లెక్కలతోనే మొదలవుతుందని, ఏటి సమాజంలో ప్రతి ఒక్కరికి గణితం పై అవగాహన పట్టు ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. గణిత మోడల్స్ ని ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ కె.సుమలత మాట్లాడుతూ మనలో ఎన్నో రోజుల నుండి గణితం బోధిస్తున్న ఇంచార్జ్ బాకం శివ, గణిత ఉపాధ్యాయులుగా శివ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ షేక్ అలీ, కే.మౌనిక, రాకేష్ ఎనమల, బొల్లం సుభాష్, అఖిల్, వీందర్, మహేందర్, చంటి, ప్రశాంత్, సంధ్య, స్వప్న, వేణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

తొర్రూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త,



డివిజన్ కేంద్రలంలోని శ్రీ నలంద పాఠశాలలో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన చిత్రలేఖనం తోపాటు రంగోలి కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ రామానుజన్ గొప్పతనంను విద్యార్థులకు తెలియపరిచారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు అకడమిక్ డిన్ యకన్న తోపాటు ఉపాధ్యాయులు, ఉఫాధ్యానియులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణితంలోని చతుర్విధ ప్రక్రియలైన కూడిక తీసివేత గుణకారం బాగాహారం వంటి ఆకృతులను పిల్లలు కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చాట్ల దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు గణితాన్ని ఇష్టపడి నేర్చుకోవాలని గణితంలో నిష్ణాతులైన ప్రతి విద్యార్థి సబ్జెక్టులతో సాటుగా జీవితంలో కూడా ఫలప్రదమైన జీవితాన్ని అనుభవిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అంగన్వాడీ టీచర్ సునీత ఆయా గమ్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిల అసోసియేషన్ మండల ఎన్నిక

తొర్రూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త,

తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల నూతన కమిటీని శుక్రవారం పట్టణ కేంద్రంలోని పాటిమీద దేవాలయంలో పాత కమిటీలను రద్దుచేసి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీ అధ్యక్షులుగా మాదారపు ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అబ్దుల్లా, కోశాధికారిగా దొతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుండాల వేణు, మంగళపల్లి ప్రకాష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ప్రకాష్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల గ్రామీణ వైద్యుల అందరి సమక్షంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ కమిటీకి మద్ధతు పలకొద్దని, వ్యతిరేకించిన రూ.5 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ఆర్ఎంపి, పిఎంపిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పాలి

తొర్రూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ప్రజాస్వామాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. ఎంపీల ససెపన్షన్ ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సోమేశ్వర రావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ పాలన నియంతృత్వ పోకడతో నడుసుత ందన్నారు. దేశాన్ని రక్షించాలాలే ఆలోచన బీజేపీకి లేదని, 146 మంది సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యంలో చీకటి రోజు అని అన్నారు. పార్లమెంట్ పై దాడి జరిగితే సమాధానం లేదన్నారు. పార్లమెంట్‌కి రక్షణ కల్పించలేని బిజెపి, దేశానికి భద్రత ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా చట్టాలు తెస్తున్నారని, ఎంపీల గొంతు నొక్కుతూ సభ నుంచి సస్పెండ్ చేశారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి బుద్ధి చెప్పాలన్నారు. పార్లమెంట్‌లో పొగ బాంబులు వేస్తే ప్రధాని మోడీ ఇంత వరకు సమాధానం చెప్పలేదన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఈడీ, ఐటీ దాడులు చేస్తున్నారని, నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందన్నారు. ఎంపీలను సస్పెండ్ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం 60 శాతం భారతీయుల గొతు నొక్కడమేనన్నారు. కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా, నర్కూటి గజానంద్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, జిల్లా నాయకులు పెదగాని సోమయ్య, చిత్తలూరి శ్రీనివాస్, కాందాడి అచ్చిరెడ్డి, అలువాల సోమయ్య, అశోక్ రెడ్డి, సుదర్శన్, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు నరేందర్ రెడ్డి, వెంకట సాయిలు, మహేందర్, గౌతమ్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ధరావావత్ సోమన్న, నల్లపు రాజు, కొమరయ్య, దీకొండ శ్రీనివాస్, గాండ్ల సంజీవ, శ్రీనివాస చారి, ముదసాని సురేష్, రాంబాబు, దేవేందర్ రాజు, లక్ష్మణ్, కుషాల్, భరత్ కుమార్, నర్సయ్య, మనోహర్, కిషన్ రెడ్డి, సోమిరెడ్డి, మల్లారెడ్డి, వెంకన్న, తోట అశోక్, బానోత్ సాగర్, కృష్ణ, శీలం హరిత, రాములమ్మ, మహేశ్వరి, తాటికాయల రాణి, అండమ్మ, అనిత, పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సేవాతరుణి ఆధ్వర్యంలో వీల్‌చైర్ పంపిణీ

పెద్దవంగర, డిసెంబర్22, ప్రభాతవార్త




మండలంలోని అవుతాపురం పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న దివ్యాంగుడు ఆవుల శివకుమార్‌కు శుక్రవారం తొర్రూరు లయన్స్‌క్లబ్ సేవాతరుణి ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షురాలు వజినపల్లి శైలజ కుమారుడు సాత్విక్ పుట్టినరోజు సందర్భంగా రూ.7వేల విలువ చేసే వీల్‌చైర్‌ను అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయుడు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సేవాతరుణి సంస్థ అందించే సేవలను కొనియాడారు. విద్యార్థులు చిన్ననాటి నుండే సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కళాధర్, పాఠశాల ఉపాధ్యాయురాలు పల్లె రజిత, జోన్ చైర్మన్ నాగమణి, శ్రీదేవి, విజయ, ఉపాధ్యాయులు చిరంజీవి, ప్రతిభ, శ్రీనివాస్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

పెద్దవంగర, డిసెంబర్22, ప్రభాతవార్త



మండలంలోని గంట్లకుంట గ్రామంలో తెలంగాణ విద్యాశాఖ ఆదేశానుసారం సిఆర్‌పిలు నిర్వహిస్తున్న బడి బయట పిల్లల గుర్తింపు సర్వేలో భాగంగా సిఆర్‌పి రమాదేవి ముగ్గురు బడి ఈడు పిల్లలను గుర్తించారు. శుక్రవారం ఆ విద్యార్థులను గంట్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో శార్ల శైలజను 4వ తరగతిలో, శార్ల మంజుల, శ్రీనులను ఒకటోవ తరగతిలో విద్యార్థులకు అడ్మిషన్‌లు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు కన్నా శ్రీనివాసరావు, ఉపాద్యాయులు సత్యం, ఉమాదేవి, మంజుల, విజయ, అంగన్వాడీ టీచర్ చింతల ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో యువత రాణించాలి : ఎస్‌బిఐ మేనేజర్ రాజేష్

నెల్లికుదురు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



యువత తనకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎన్నుకుని, స్వయం ఉపాధితో యువత రాణించాలని స్థానిక ఎస్‌బిఐ మేనేజర్ రాజేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిధి, నిషి ఇంటర్నేట్ సెంటర్‌ను స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్‌తో పాటు మరికొంత మంది పురప్రముఖులతో కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి, స్థానిక పిఎచ్‌సీ డాక్టర్ వంశీ కృష్ణ, ఐబిడి దైద నర్సయ్య, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, పులి రామచంద్రు, పెరుమాండ్ల గుట్టయ్య, తిలక్, బంధారపు యాదగిరి, వేణుదర్‌రెడ్డి, క్రాంతి, మౌనేందర్, దాసరి ప్రకాష్, బిక్షపతి, ప్రోప్రైటర్ ఆశోద బాస్కర్, శశి కుమార్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# గూడూరు ఆసుపత్రిని వంద పడకలకు పెంచాలి

**వైద్యఆరోగ్యశాఖ మంత్రికి గూడూరు నాయకుల వినతి**

**గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

గూడూరులో ప్రస్తుతం నిర్వహిస్తున్న 30 పడకల సిహెచ్‌సి సామర్థ్యాన్ని వంద పడకలకు పెంచాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులు పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను వీరు కలిసి వినతి పత్రం అందజేసారు. ఏజెన్సీలోని మూడు మండలాలకు పెద్ద దిక్కుగా ఉన్న సిహెచ్‌సికి విశాలమైన భవనసముదాయం ఉన్నప్పటికీ 30 పడకల ఆసుపత్రిగానే కొనసాగిస్తున్నారని, దాని వల్ల ఇన్‌పేషంట్లను బెడ్‌కు ఇద్దరి నుండి ముగ్గిరి పడుకోబెట్టి చికిత్స అందిస్తున్నారని, ప్రజలకు ఈ పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని మంత్రికి వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గూడూరు ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలని తమ వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడి అందుకవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు కత్తి స్వామి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన మంత్రి రాజనర్సింహను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్‌తో పాటు పిసిసిఎస్ వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్‌నాయకులు బుడిగె సతీష్‌గౌడ్, మహేష్ తదితరులు ఉన్నారు.



# ఎంపీ సీట్లు ఆదివాసీలకే కేటాయించాలి

**ఆదివాసీ జెఎసి నాయకుల డిమాండ్**

**గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతంలోని రెండు పార్లమెంటు స్థానాలను ఆదివాసీలకే కేటాయించాలని ఎఎస్పీ జాతీయ అధ్యక్షుడు దాట్ల నాగేశ్వర్‌రావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్‌లు డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూర్యసీతక్క, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మౌళిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని, జిఓనం. 3 అమలు చేసే విధంగా, 29 ప్రభుత్వ శాఖల జిఓలను చట్టం చేసే విధంగా కూడా చర్యలు చేపట్టాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఆదివాసి అభ్యర్థినే నియమించాలని, ట్రైబల్ మంత్రిత్వ శాఖను ఆదివాసీ ఎమ్మెల్యేలకే కేటాయించాలని, ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేసి చైర్మన్‌గా ఆదివాసీ ఎమ్మెల్యేను నియమించి, ఆదివాసీ సంఘాలలోని ఇద్దరిని ఎంపిక చేసి వారిని కమిటి సభ్యులుగా తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఆదివాసీ ప్రాంతాన్ని విభజించిన జోనల్ వ్యవస్థను వెంటనే రద్దు చేసి, షెడ్యూలు ప్రాంతాన్నంతటిని కూడా ఒకే జోన్‌గా ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. షెడ్యూలు ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల ద్వారా వచ్చే రాయల్టీల మొత్తంలో 70 శాతం ఆదివాసీ ప్రజలకే చెందే విధంగా ఐటిడిఎల ద్వారా చర్యలు తీసుకోవాలని, వలస లంబాడీలకు ఎస్టీ హోదాను రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులతో పాటు ఎమ్మెల్యే కోరెం కనకయ్యను కూడా మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పొడుగు శ్రీనాథ్, కల్తీ వీరస్వామి, అల్లెం కోటి, వెంకటేశ్వర్లు, రామస్వామి, తాటి మధు, అడ్వకేట్ ఆనంద్‌కుమార్, బొల్లి సారయ్య, లింగాల కిరణ్‌కుమార్, నారాయణ పాల్గొన్నట్లు నాగేశ్వర్‌రావు తెలిపారు.



# లెక్కల ట్రిక్కులు తెలిపే ముగ్గులు


**గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

తరగతి గదుల్లో ఉపాధ్యాయులు, పుస్తకాలే కాదు విద్యార్థులు వేసే ముగ్గులు కూడా లెక్కలు చెపుతాయి...ఆ పని స్వయంగా విద్యార్థులే చేసి చూపించారు. ఇవేవో సంక్రాంతి ముగ్గులనుకుంటే తప్పులో కాలేసినట్టే...అవి గణిత సూత్రాలతో వేసిన ముగ్గులు...గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ వేడుకల్లో యదావిధిగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటాలను ఏర్పాటు చేసి వారికి విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయబృందం నివాళులర్పించడం ఒక కార్యక్రమమైతే గణితంలో పట్టు సాధించేందుకు ఆ మహానుబావుడు అందించిన గణిత సూత్రాలను ప్రదర్శిస్తూ కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు తీర్చి దిద్దిన రంగవల్లులు ఎంతగానో ఆకట్టుకున్నాయంటే అతిశయోక్తి కాదు. మండలంలోని భూపతిపేట ఎంపియుపిఎస్, సీతానగారంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలల్లో గణిత దినోత్సవం జరుపుకొని శ్రీనివాస రామానుజన్‌కు నివాళులర్పించారు. అయితే గూడూరులోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో మాత్రం గణిత మేధావి చిత్రపటానికి నివాళులర్పించే కార్యక్రమంతో పాటు ముగ్గులు వేసే ప్రక్రియను కూడా విద్యార్థులు పోటాపోటీగా చేపట్టారు. మైదానాలను ముగ్గులతో నింపేసారు. సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందా అనే విధంగా భ్రమ కల్పించారు. గణిత శాస్త్రానికి సంబంధించిన పలు సూత్రాలను తమ రంగవల్లుల ద్వారా వారు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ వేడుకల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. రంగవల్లులు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు.





# మల్యాల కెవికె ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ



**గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గూడూరులోని రైతువేదిక భవనంలో నాలుగు రోజుల పాటు మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణాశిబిరం శుక్రవారం నాటితో ముగిసింది. ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు కృషి విజ్ఞాన కేంద్రం, జిల్లా వ్యవసాయశాఖ అధికారుల చేతుల మీదుగా శుక్రవారం సర్టిఫికెట్లు అందజేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గూడూరు, కొత్తగూడ మండలాలకు చెందిన 25 మంది గిరిజన మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా నేర్చుకున్న టైలరింగ్ ద్వారా మహిళలకు ఆర్థికాభివృద్ధిని సాధించాలని కోరారు. మహిళల స్వయం ఉపాధికి బ్యాంకు రుణ సౌకర్యాలను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి, డిఎటి లక్ష్మీనారాయణ, యూనియన్‌బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్, శాస్త్రవేత్త రాంబాబు, ఎపిఎం రవీందర్, ఎఇఒలు వైజయంతి, కళ్యాణి, ఇన్‌స్ట్రక్టర్ జి వినోద పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# కోత కుట్టు లేని కుని ఆపరేషన్లు చాలా సులువు



**గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

కోత, కుట్టు లేని కుని ఆపరేషన్లు (నో స్కాల్‌పెల్ వ్యాసెక్టమీ ఆపరేషన్) మగవారు చేయించుకోవడానికి ఎంతో సులువని, ఒక వారంలో వారంతట వారు తమ పనులు చేసుకోవచ్చని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష అన్నారు. గూడూరులోని సిహెచ్‌సిలో శుక్రవారం నిర్వహించిన కుని ఆపరేషన్ల శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కుని ఆపరేషన్లపై అవగాహన కలిగించే ప్రయత్నం చేసారు. ప్రతి కుటుంబానికి ఒకరు లేక ఇద్దరు పిల్లలు చాలని, మగవారు ఈ ఆపరేషన్ల చేయించుకోవడం ద్వారా కుని కార్యక్రమాన్ని విజయవంతం చేయవచ్చని అన్నారు. ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది దీనిపై గ్రామాల్లో అవగాహన కలిగించాలని కోరారు. శుక్రవారం నిర్వహించిన శిబిరంలో అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల పరిధిలోని 41 మందికి కోత కుట్టు లేని కుని ఆపరేషన్లు చేసినట్లు అంబరీష తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య పరీక్షలకై వచ్చిన గర్భిణీలకు పోషకాహార కిట్స్ డిఎంహెచ్ఓ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబు, సిహెచ్ఓ కృష్ణార్జునరావు, ఎస్‌యుఓ శ్రీనివాస్, డిసిహెచ్ఓ మంగమ్మ, డిపిఎం రుక్ముద్దీన్, అరుణ్, కోమల తదితరులు పాల్గొన్నారు.

# గుంజేడు ముసలమ్మ దేవస్థానం అభివృద్ధి

**డీఎఫ్‌వో రవికిరణ్**

**కొత్తగూడ డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ఈ కో టూరిజం ద్వారా గుంజేడు ముసలమ్మ దేవస్థానం అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానని మహబూబాబాద్ జిల్లా అటవి శాఖ అధికారి రవికిరణ్ అన్నారు. శుక్రవారం ముసలమ్మ దేవస్థానం ప్రాంగణంలో ఈడిసి కమిటీ ఏర్పాటు చేసి గుడి కి సంబంధించిన సమస్యలు అడికి తెలుసుకున్నారు. దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంతరావు, వైస్ చైర్మన్ బూర్క నరేందర్ అధ్యక్షత సమావేశాన్ని నిర్వహించారు.దేవాలయ భక్తుల సౌకర్యాలు కొరకు 10 షెడ్లు, వాటర్ ట్యాంకులు, అంతర్గత సీసీ రోడ్లు, వాహనదారులకు పార్కింగ్ స్థలం, పూజారులకు దేవస్థాన సిబ్బంది కార్యాలయం నిర్మాణం, మంచినీటి బోర్లు, వేల్పు గుడి, స్ట్రీట్ లైట్లు, చికెన్, మటన్ షెడ్లు, భక్తులకు ఉండటానికి షెడ్లు, గుడిచుట్టూ 30 ఎకరాలు ఫినిషింగ్ కు అనుమతి ఇవ్వాలని డీఎఫ్‌వో గారికి ఈడిసి కమిటీ తీర్మాణం చేసి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. పంచాయితీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి వర్యులు దనసరి అనసూయసీతక్క ఆదేశాలతో అభివృద్ధి చేస్తున్నారని వారు తెలిపారు. దేవస్థాన అభివృద్ధి చేస్తున్న మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.



# విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి

**-ప్రపంచం గర్వించదగ్గ గణిత మేధావి రామానుజన్**

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-ఆదర్శలో ఆకట్టుకున్న మ్యాథ్స్ ఫేయిర్**

*కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించి దేశం గర్వించదగ్గ మేధావులుగా ఎదగాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ఫేయిర్‌లో డిఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులు రూపొం దించి ప్రదర్శించిన పలు గణితశాస్త్ర



ప్రాజెక్ట్‌లు, వివిధ నమూనాలను ఎస్సై అభినవ్‌తో కలిసి ఆసక్తిగా తిలకించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణితంలో రాణిస్తూ అన్ని అంశాలపై పట్టు సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు వినియోగపడేలా నూతన ఆవిష్కరణలు సిద్ధం చేయాలని ఆకాం క్షించారు. గ్రామీణ ప్రాంతం నుంచి నిరంతర కృషితో ప్రపంచం గర్వించే శాస్త్రవేత్తగా ఎదిగిన రామానుజన్, అబ్దుల్ కలాం వంటి మహనీ యులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహించిన మ్యాథ్స్ ఫేయిర్ ఆకట్టు కుంది. విద్యార్థులు రూపొందించిన గణితశాస్త్ర నమూ నాలను గ్రామస్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం మ్యాథ్స్ ఫేయిర్‌లో విజేతలుగా నిలిచిన వారికి ఎంపిపి పంతకాని సమ్మయ్య బహుమతులను అందజేశారు. ఎస్సై అభినవ్, పాఠశాల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు బీప రావు, వెంకట్రాజం, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి బండ్ ప్రాంతాన్ని రెసిడెన్సియల్ జోన్‌గా ప్రకటించాలి

**మంత్రికి వినతి పత్రం అందజేసిన అభివృద్ధి కమిటీ**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

తెలంగాణ పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను భద్రకాళి ట్యాంక్ బండ్ ఏరియా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మర్రి రవీందర్ జూబ్లీ హిల్స్ నివాసంలో శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ మహానగరంలోని 28వ డివిజన్‌లో ఉన్న బొందివాగు నాలా సమస్యపై వివరించారు. వరదలు వచ్చినపుడు బొందివాగు నాలా పొంగి 28వ డివిజన్‌లోని అనేక కాలనీలు మునిగి ప్రజలు నిరాశ్రయులు కావడమే కాక నిత్యావసర



వస్తువులు, ఆస్తులు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలపై వాగు కరకట్ట నిర్మాణం కోసం ప్రభుత్వం రూపాయలు 158 కోట్లు మంజూరీ చేసిందన్నారు. ఆ పనులు ప్రారంభం కాకుండానే నిధులు తిరిగి ప్రభుత్వానికి వెళాయని, మళ్లీ నిధులను వెంటనే మంజూరీ చేసి సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం బొందివాగు కరకట్ట పనులు చేపట్టాలని మంత్రికి వివరించారు. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం వంద ఫీట్ల వరకు కరకట్ట నిర్మించి మిగిలిన ప్రాంతాన్ని రెసిడెన్సియల్ జోన్‌గా ప్రకటించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి సురేఖ తమ ప్రభుత్వం నాలా పనులు త్వరంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నగర పాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా సైతం ఈ సమస్యపై సమీక్ష చేసి బొందివాగు నాలా పనులు ప్రారంభిస్తామని తెలిపినా గాని ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం గమనార్హం. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్, కన్నోజు జలంధర్, వలబోజు శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

# నగరాభివృద్ధికి బల్దియాలో నిధుల కొరత


**అవార్డులు పొందిన వరంగల్ కార్పొరేషన్‌లో నిధులు నిల్**

**పూర్తైన అభివృద్ధి పనుల పరిశీలనలో కమిషనర్ బిజీ**

**నెలల తరబడి బిల్లుల కోసం కాంట్రాకర్ల పడిగాపులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

దేశస్థాయి దాటి ప్రపంచ స్థాయి వరకు ఈ గ్రేటర్ వరంగల్ మహానగరం పేరుగాంచి ఎన్నో అవార్డులు, రివార్డులు పొందింది. అలాంటి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిధుల కొరతతో మరో రికార్డును సొంతం చేసుకుంది. నగర అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, అండర్ డ్రైనేజీ కాల్వలు, రోడ్లు, డివైడర్లు, జనరల్ అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లను అందుకున్న కాంట్రాక్టర్లు ఆ అభివృద్ధి పనులను పూర్తి చేసి సంబంధిత అధికారితో బిల్లులు ఆమోదించుకుని



అకౌంట్ సెక్షన్‌లో నిధులు లేక మూలుగుతున్నాయి. కొందరు కాంట్రాక్టర్లు వారికి అప్పగించిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి సుమారు 7,8 నెలలు కావస్తున్నా బిల్లులు రాక కాంట్రాక్టర్లు తల పట్టుకుంటున్నారు. సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలనే ఉద్దేశంతో కొందరు కాంట్రాక్టర్లు అరకొర అప్పులు చేసి గంపెడు ఆశతో బిల్లుల కోసం బల్దియా చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకునే అధికారులే లేరని, ఏమంటే బల్దియాలో నిధులు లేవని వాదనలు వినిపిస్తున్నాయి. సోమవారం బల్దియాలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో కొంతమంది కాంట్రాక్టర్లు పలుమార్లు కమిషనర్‌ను కలిసి మొర పెట్టుకున్నా ఎటువంటి ప్రయోజనం లేదని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మళ్లీ ప్రజావాణి పూర్తయిన అనంతరం కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లింపుల విషయంపై కమిషనర్‌ను కలవగా నిబంధన మేరకు పూర్తయిన అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాలు పరిశీలించిన అనంతరం బిల్లులు చెల్లింపులు జరుగుతాయని తెలిపినట్టు సమాచారం. కాగా ఇటీవల కొందరికి మాత్రం నిధుల కొరత ఉన్నా అదేమీ పట్టించుకోకుండా ఉన్నత స్థాయి వారి రికమండేషన్‌తో బిల్లు చెల్లింపు జరిగిందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. రికార్డులు సాధించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధుల కొరత ఏర్పడడం శోచనీయమని, ఇప్పటికైనా కమిషనర్ స్పందించి నిబంధనల మేరకు అభివృద్ధి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 8మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :*

డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో శుక్రవారం 8మందిని మాల్ ప్రాక్టిస్ కింద బుక్‌చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమల దేవి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నగరంలోని వాగ్దేవి కళాశాలను సందర్శించి పరీక్షా తీరుతెన్నులను గమనించారు. మాల్ ప్రాక్టీసుకింద బుక్‌చేసిన వారిలో కాగజ్‌నగ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, నేరేడిగడ్డ సాయి చైతన్య డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, నిర్మల్ వశిష్ఠ డిగ్రీ కాలేజీనుంచి ఇద్దరు నర్సంపేట బాలాజీ డిగ్రీ కాలేజీ నుంచి ఇద్దరు, వరంగల్ ఏవీవీ డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు ఉన్నట్లు, వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని వారు తెలిపారు.



## పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజి తరువాయి :



పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ 16వ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సంద ర్శించి పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్‌రూంను, కౌంటింగ్ కేంద్రాలకొరకు నియోజకవర్గం వారిగా కావాల్సిన గదులు, వసతులను అధికారులతో కలసి పరిశీలించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో 101-డోర్నకల్, 102-మహబూబాబాద్, 103-నర్సంపేట, 109-ములుగు, 110-పినపాక, 111-ఇల్లందు, 119-భద్రాచలం కలిపి మొత్తంగా 7అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. ఒక్కొక్క నియోక వర్గానికి సంబందించి కౌంటింగ్ కొరకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో అలివేలు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, టిఎస్‌ఈడబ్ల్యూ ఐడిసి ఇంజనీర్ అరుణ్ కుమార్, ఆర్.ఐ కృష్ణప్రసాద్, ఎలక్షన్ విభాగం సిబ్బంది ఉన్నారు.

## ప్రజా అవసరాలకు తగినట్లుగా మొక్కలు పెంచాలి

*మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్22,ప్రభాతవార్త*



ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కల పెంపకాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి నర్సరీని పరిశీలించారు. పక్కనే ఉన్న పార్క్ నిర్వహణ తీరును పరిశీలించారు. పార్క్ ఆకర్షణీయంగా ఉండేవిధంగా నిర్వహణ తీరును పెంచాలన్నారు. ప్రజలు అధికసంఖ్యలో సందర్శించేలా అందంగా తీర్చిదిద్దాలన్నారు. సందర్శకులు కూర్చునేవిధంగా బెంచీలను ఏర్పాటు చేయా లన్నారు. వాకింగ్‌ట్రాక్ వినియోగంలో ఉండాలన్నారు. పార్క్, నర్సరీల పనితీరు మెరుగు పరిచేందుకు అధికారులు నిరంతర క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఎంపివో హరిప్రసాద్, పంచాయతీ సెక్రటరీ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న గేట్‌వాల్ హోల్ మూసివేత

**'వార్త' కు స్పందన**



*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండల కేంద్రంలో ప్రమాద కరంగా గేట్‌వాల్ రంధ్రం అనే శీర్షికతో వార్త పత్రికలో గురువారం వార్త ప్రచురితం కాగా శుక్రవారం గేట్‌వాల్ హోల్ మూసివేసి సరి చేసినట్లు కనపడింది. మూల మలుపులో రోడ్డుకు అడ్డుగా గేట్‌వాల్ హోల్ ఉండి ప్రమాదకరంగా ఉండడం అందులో పలు మార్లు వాహనాలు,మూగ జీవాలు పడి ప్రమాదాలు జరిగేవి. గురువారం కూడా ఒకరు ద్విచక్రవాహనంతో అందులో పడి గాయాలు కావడం జరిగింది.వార్త పత్రికలో ఇక్కడి దుస్తితిపై వార్త ప్రచురితం కావడం సంబందిత అధికారులు,పాలకులు స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందితో హోల్‌ను సరిచేయడంతో గ్రామ ప్రజలు 'వార్త' ను అభినందించారు.